మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 203 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 22-10-2026 పేజీలు 15 వెల 5/-

ఎల్‌నినో నుంచి రాష్ట్రాన్ని కాపాడు దేవుడా

చీటీపై రాసి జమ్మిచెట్టుకు కట్టిన డిప్యూటీ సీఎం భట్టి

హైద్రాబాద్, అక్టోబర్ 21 :

'ఎల్‌నినో విపత్తు నుంచి రాష్ట్రాన్ని కాపాడు దేవుడా' అంటూ డిప్యూటీ మల్లు భట్టి విక్రమార్క భగవంతుడిని కోరుకున్నారు. మంగళవారం రాత్రి ఖమ్మం జిల్లా మధిర బంజారా కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన దసరా వేడుకలకు హాజరైన ఆయన శమీ పూజలో పాల్గొన్నారు. ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా పూజలు చేసిన భట్టి తన కోర్కెను ఓ చీటీపై రాసి జమ్మిచెట్టుకు కట్టారు. వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలోనూ పూజా కార్యక్రమంలోనూ ఆయన పాల్గొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే ఇబ్బందులు, సమస్యలను ఎదుర్కొనే శక్తిని ప్రజా ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ఇవ్వాలని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ అమ్మవారిని వేడుకున్నారు. దసరా రోజు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆలంపల్లిలో శ్రీలక్ష్మీ అనంతపద్మనాభస్వామి నవరాత్రి ఉత్సవాలకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనమ్మ దేవాలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొండారెడ్డిపల్లిలో దసరా వేడుకలు

జడ్చర్ల/నాగర్‌కర్నూల్/వంగూరు, అక్టోబరు 21

పసిడి పంటలతో పాలమూరు జిల్లా విరాజిల్లాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. పాలమూరు జిల్లాకు మంచి రోజులు రానున్నాయని చెప్పారు. మంగళవారం ఆయన జడ్చర్లలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన విజయదశమి వేడుకల్లో పాల్గొన్నారు. రావణదహణం కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్‌ముదిరాజ్, ఎంపీ మల్లురవి పాల్గొన్నారు. అంతకు ముందు విజయదశమి వేడుకలను సీఎం తన స్వగ్రామం నాగర్‌కర్నూలు జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో జరుపుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం 2:50 గంటల సమయంలో హెలికాప్టర్‌లో కొండారెడ్డిపల్లికి కుటుంబ సమేతంగా చేరుకున్నారు. సాయంత్రం 6:30 గంటలకు షమీ వృక్షానికి ప్రత్యే క పూజలు నిర్వహించేందుకు కాలినడకన వెళా ?లరు. వేలమంది కొండారెడ్డిపల్లికి చేరుకోవడంతో గ్రామంలో కిక్కిరిసిన వాతావరణం కన్పించింది. తన సోదరులు తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, కొండల్‌రెడ్డి, అల్లుడు సత్యనారాయణరెడ్డి, మనువడు రియాన్ష్‌తో కలిసి షమీ వృక్షానికి పూజ నిర్వహించిన అనంతరం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. వేదిక వద్ద గ్రామస్థులు, తన అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలను ప్రత్యేకంగా కలుసుకున్నారు.

విద్వేషకులను ఓడిద్దాం!

భారత సంస్కృతిని ద్వేషించేవారు మన శత్రువులే: ప్రధాని

న్యూఢిల్లీ, అక్టోబరు 21: దేశ గౌరవ ప్రతిష్ఠలను కించపరిచేవారు.. సంస్కృతిని ద్వేషించేవారు భారత్‌కు శత్రువులని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. అలాంటివారిని గుర్తించి ఓడించాలని ప్రజలకు పిలుపిచ్చారు. మంగళవారం ఢిల్లీ రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన దసరా వేడుకల్లో ఆయన ప్రసంగించారు. 'శత్రువులకు వ్యతిరేకంగా ఏకమవ్వాలి. భారతమాత శత్రువులెవరో మనం గుర్తించి ఓడించాలి. ఈ దిశగా పవిత్ర విజయదశమి రోజున మరోసారి సంకల్పిద్దాం' అని కోరారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రయాణాన్ని ఆపరాదంటూ శ్రీరామచంద్రుడు చూపిన మార్గాన్ని మనమంతా ఆదర్శంగా తీసుకుని పాటించాలన్నారు. ఆత్మగౌరవం ఉంటేనే ఏ దేశమైనా పురోగమిస్తుందన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్ నేరస్థులకు కాదు!

చట్టాన్ని ఎదిరిస్తే ఎంతటి వారైనా వదలం

2027 చివరికల్లా మొత్తం పోలీసు పోస్టుల భర్తీ

ఆహార కల్తీ అతి పెద్ద సమస్యగా మారింది

సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడికి పటిష్ఠ చర్యలు

పోలీస్ అమరవీరుల కార్యక్రమంలో సీఎం రేవంత్

హైదరాబాద్, అక్టోబరు 21 :

ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరస్థులకు స్వేచ్ఛ ఇచ్చినట్లు కాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది బాధితులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఆ పేరుతో ఇష్టానుసారం వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీసు అమరవీరులు సంస్మరణ దినోత్సవం సందర్భంగా గోషా మహల్ పోలీసు స్టేడియంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రేవంత్‌రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం 'అమరులు వారే' అనే పుస్తకాన్ని అవిషరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, పోలీసులపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దని కోరారు. బాధితులకు న్యాయం చేయడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని చెప్పారు. సమస్యలు, కష్టాలతో స్టేషన్‌కు వచ్చే బాధితులను మరిన్ని ఇబ్బందులకు గురి చేయవద్దని, వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని, అదే సమయంలో నేరస్థుల పట్ల కఠినంగా పోలీసు వైఖరి ఉండాలని సీఎం స్పష్టం చేశారు. పోలీసుల ప్రవర్తనే వారిపై ప్రజలకు నమ్మకాన్ని పెంచగలదని, పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో చట్ట పరిధిని దాటి పని చేయవద్దని సూచించారు. పోలీసులకు క్రమశిక్షణే బలమని, నిజాయితీయేగౌరవమని, ప్రజల్లో కలిగిన భరోసా భావనే పోలీసులకు లభించే గొప్ప గుర్తింపు అని సీఎం అన్నారు. జవాబుదారీతనం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పోలీసు అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుళ్లకు కోటి రూపాయలు పరిహారం ఇస్తున్నామని ప్రస్తావించారు. అమరుల కుటుంబాల పిల్లలకు వైద్య విద్యలో ప్రత్యేక సీట్లు కేటాయించామని, పోలీసు భద్రతా సంక్షేమ నిధి నుంచి రూ16 లక్షలు, పోలీసు సంక్షేమ నిధి నుంచి రూ. 8 లక్షలు అందించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం తెలిపారు. పోలీసు శాఖలో 16 వేలకు పైగా ఖాళీలను గుర్తించగా, ఇప్పటికే ఐదు వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేశామని చెప్పారు. వచ్చే ఏడాది చివరిలోపు మొత్తం ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. మంచిరేవుల లో 44 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. హోంగార్డుల రోజువారీ వేతనం రూ. 1,000కి పెంచామని చెప్పారు. నేర పరిశోధనలో ఏఐకి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పోలీసు సమాచార వ్యవస్థ మొత్తాన్ని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అనుసంధానం చేశామని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదకంగా మారిన ఆహార కల్తీని అరికట్టడానికి టీజీ సేఫ్ వ్యవస్థను ఏర్పాటు చేయడమే కాకుండా దానిని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆహార కల్తీకి పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలేది లేద న్నారు. మహిళా భద్రతా కోణంలో స్టాండ్ విత్ హర్ అనే ప్రచార కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, మహిళలు, చిన్నారులకు తక్షణ రక్షణ అందించేందుకు స్పందన బృందాలు సిద్ధం చేశామని వివరించారు. చిన్నారుల కేసుల్లో సున్నితంగా వ్యవహరించాలని, బాధితులకు న్యా యం అందించడంలో జాప్యం చేయవద్దని సీఎం పోలీసులకు సూచించారు. పోలీసు శాఖలో యువరక్తం ఇంకా రావాలని కోరారు. అంతకుముందు డీజీపీ ఆనంద్ మాట్లాడుతూ, నిజాయితీగా ప్రతి పోలీసు సేవ చేయడమే అమరులకు ఇచ్చే నివాళి అన్నారు. ప్రజల సమస్యలకు చట్టప్రకారం నిజాయితీతో పరిష్కారం చూపాలన్నారు

పంజాబ్ సీఎం భగవంత్‌మాన్‌కు రూ. 50వేల జరిమానా!

ఢిల్లీ ఎయిర్‌పోర్టులో 3గంటల పాటు నిర్బంధం

లగేజీ తనిఖీ చేసిన కస్టమ్స్ అధికారులు

న్యూఢిల్లీ, అక్టోబరు 21:

పంజాబ్ ముఖ్యమంత్రి, భగవంత్‌మాన్‌కు ఢిల్లీ విమానాశ్రయంలో ఊహించని షాక్ తగిలింది. ఫ్రాన్స్ పర్యటన ముగించుకుని మంగళవారం రాత్రి ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనను కస్టమ్స్ అధికారులు దాదాపు మూడు గంటల పాటు నిలిపివేసి, జరిమానా విధించారని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. సీఎం భగవంత్ మాన్ తన లగేజీలోని కొన్ని లగ్జరీ వస్తువులను డిక్లేర్ చేయడంలో విఫలమయ్యారన్న కారణంతో అధికారులు కస్టమ్స్ సుంకం విధించినట్లు వెల్లడించాయి. పంజాబ్ వ్యవసాయ, ఆహార శుద్ధి ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రమోట్ చేసేందుకు భగవంత్‌మాన్ తన సిబ్బందితో కలిసి ఫ్రాన్స్ వెళ్లొచ్చారు. అయితే, ఢిల్లీ ఎయిర్‌పోర్టులో గ్రీన్ ఛానెల్ గుండా బయటకు వస్తున్న సమయంలో భగవంత్‌మాన్‌ను ఆపిన అధికారులు ఆయన సామగ్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిక్లేర్ చేయని కొన్ని లగ్జరీ వస్తువులు కనిపించడంతోనే కస్టమ్స్ డ్యూటీ కింద జరిమానా విధించినట్లు తెలుస్తోంది. మరోవైపు, సీఎంపై కస్టమ్స్ చర్యలను ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా ఖండించింది. మాన్ ఫ్రాన్స్ పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించిందని, ఈ నేపథ్యంలోనే పర్యటన జరిగిందని ఆప్ నేత సౌరబ్ భరద్వాజ్ తెలిపారు. కక్ష్యసాధింపు చర్యల్లో భాగంగానే కేంద్రం ముఖ్యమంత్రిని విమానాశ్రయంలో నిర్బంధించిందని, ఇది పంజాబీలకు జరిగిన అవమానమని మండిపడ్డారు. కేంద్రం ఒత్తిడి మేరకే అధికారులు ఈ విధంగా ప్రవర్తించారని విమర్శించారు.

సైన్యానికి మరింత అధునాతన రాడార్లు

బెల్‌తో రక్షణ శాఖ రూ.770 కోట్ల ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబరు 21 :

దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా సైన్యానికి అధునాతన, తేలికైన(ఎల్‌ఎల్‌ఎల్‌ఆర్‌–ఐ) గగన తల రాడార్లను సమకూర్చేందుకు భారత్ ఎలక్ష?ట్రనిక్స్ లిమిటెడ్(బెల్)తో రూ. 770తో ఒప్పందం చేసుకున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. స్వదేశీ గగన తల రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడంలో ఇది కీలక ముందడుగు అని పేర్కొంది. ఈ రాడార్ వ్యవస్థ గగన తలంలో యుద్ధవిమానాల వంటి లక్ష్యాలను గుర్తించడంతోపాటు చిన్న చిన్న డ్రోన్లను సైతం గుర్తించగలదని రక్షణ శాఖ వెల్లడించింది. అంతేగాక పలు గగన తల లక్ష్యాల్లో దేనిపై ముందుగా దృష్టి సారించాలో నిర్ణయించే అదనపు సామర్థ్యం దీనికి ఉందని రక్షణ శాఖ వివరించింది. ఈ కారణంగా సైన్యానికి వాటిని గుర్తించి నిర్వీర్యం చేయడం సులభతరమవుతుందని తెలియజేసింది.

తెలంగాణలో పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా 2 కోట్లకు పెంపు - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రాణ త్యాగం చేసిన వారి కుటుంబాల బాధలను పూర్తిగా తీర్చలేకపోవచ్చు. కానీ వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 21: విడతలవారిగా నియామకాలు చేపడుతూ 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత అన్నది లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. పోలీసు అమరుల త్యాగాలను గౌరవిస్తూ, వారి ఆశయాలను కొనసాగిస్తూ శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఆహారం కల్తీ వంటి మారుతున్న నేర స్వభావాలు, సవాళ్లను ఎదుర్కోవడంలో పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారుూ oliceComm emorationDay సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరులకు నివాళులర్పించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, శాంతి భద్రతల ప్రాధాన్యత, పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. "పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ఎంతో భావోద్వేగమైన రోజు. సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరులకు నివాళులు. శాంతిభద్రతల పరిరక్షణలో వారి త్యాగాలను మరువలేనివి. అమరుల కుటుంబాలు ఒంటరి కాదు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి అన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వహణలో 154 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేస్తూ, "వారి త్యాగాలను ఎప్పటికీ మరిచిపోలేం. వారందరికీ హృదయపూర్వక నివాళులు. కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని" అన్నారు. "ప్రాణ త్యాగం చేసిన వారి కుటుంబాల బాధలను పూర్తిగా తీర్చలేకపోవచ్చు. కానీ వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. పిల్లల చదువు, భద్రత విషయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుంటుంది" అని చెప్పారు. "రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే పెట్టుబడులు ఒక్కటే సరిపోవు. రోడ్లు భవనాలు నిర్మిస్తే అభివృద్ధి కాదు. ప్రజలు నిర్భయంగా జీవించినప్పుడే ఆ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. పరిశ్రమలు రావాలన్నా, పెట్టుబడులు పెరగాలన్నా, ఐటీ, పర్యాటకం అభివృద్ధి చెందాలంటే.. శాంతిభద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యం. అందుకే ప్రజా ప్రభుత్వం పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. పోలీసు శాఖను బలోపేతం చేయడానికి 2025 అక్టోబర్ నాటికే దాదాపు 16 వేల మంది కానిస్టేబుళ్లు ఎస్‌ఐలను నియమించాం. సిబ్బంది కొరతను తగ్గించడానికి కొత్త నియామకాలు చేపడుతున్నాం. 2026లో పోలీస్ శాఖలో మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి అనుమతించాం అని అన్నారు. విడతలవారిగా భర్తీ చేసుకుంటూ 2028 లోగా పోలీస్ శాఖలో అన్ని భర్తీ చేసి పోలీసు శాఖలో సిబ్బంది కొరత అన్నది లేకుండా చేస్తాం. ఉమ్మడి రాష్ట్రంలో సైతం ఎన్నడూలేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా ట్రాన్స్‌జెండర్స్‌ను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించి వారి ఆత్మగౌరవాన్ని పెంచాం అని అన్నారు. విధి నిర్వహణలో వీరమరణం పొందిన కానిస్టేబుళ్లకు గతంలో రూ. 40 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఉంటే దాన్ని ఏకంగా రూ. 1 కోటికి పెంచాం. హెడ్-కానిస్టేబుళ్లు, ఏఎస్‌ఐలకు గతంలో రూ. 45 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ. 1 కోటికి పెంచాం. ఎస్‌ఐలకు రూ. 45 లక్షలు, ఇన్‌స్పెక్టర్లకు రూ. 50 లక్షలు ఉంటే దీనిని రూ. 1.25 కోట్లకు పెంచాం. డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులకు రూ. 50 లక్షలు ఉంటే రూ. 1.50 కోట్లు పెంచాం. ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు 1 కోటి రూపాయలు పరిహారం ఉంటే దానిని రూ. 2 కోట్లకు పెంచడం జరిగింది. ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం. మరింత ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు వారి త్యాగాలను గుర్తించడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ తొలి ప్రాధాన్యత. అమరుల కుటుంబాల్లో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు, ఇంటి స్థలం ఉచిత విద్య, వైద్య సహాయం అందిస్తున్నాం. వైద్య విద్యలో ప్రత్యేక సీట్లను అమలు చేస్తున్నాం. భద్రత సంక్షేమ నిధి నుంచి రూ 16 లక్షలు, సంక్షేమ నిధి నుంచి మరో రూ. 8 లక్షల అందించాలని నిర్ణయించాం. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డుల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నాం. ఈ ఎక్స్‌గ్రేషియాను రూ. 10 లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నా. హోంగార్డుల వైద్య పరీక్షలకు ప్రాధాన్యత ఇవ్వాలి. హోదా ఏదైనా ప్రతి ఒక్కరి కష్టాన్ని ప్రభుత్వం గుర్తిస్తుంది. పోలీసు శాఖలో హోంగార్డు స్థాయి నుంచి డీజీపీ స్థాయి వరకు వారి పిల్లలు చదువుకోవడానికి రంగారెడ్డి జిల్లా మంచిరేవుల ప్రాంతంలో 44 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించాం" అని ముఖ్యమంత్రి వివరించారు. "డ్రగ్స్, గంజాయి వ్యాప్తి అత్యంత ప్రమాదకరంగా మారుతోంది. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉంది. డ్రగ్స్ నియంత్రణలో జూూ+ాజుబిజుూాచీ+ూచీూ పనితీరును, డీజీపీ గారిని అభినందిస్తున్నా అని అన్నారు. కల్తీ ఆహారంపై ఉక్కు పాదంతో అణచివేసేందుకు కొత్తగా ఎటీస్త్రఘుటవ ను ప్రారంభించాం. అలాగే, షీ-టీమ్స్ hydsheteam సేవలను కొనసాగిస్తూ మహిళల భద్రతను మరింత బలోపేతం చేస్తున్నాం. మహిళలకు అండగా నిలవాలనే సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు 'చ్ఖుఅంఔట్ష్రనవతీ' కార్యక్రమాన్ని ఈ ఏడాది మార్చిలో ప్రారంభించాం. మహిళలు, పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ రక్షణ అందించడానికి ఏప్రిల్‌లో స్పందన -- తక్షణ రక్షణ బృందాలను ప్రారంభించాం" అని చెప్పారు. "పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా ఒక మాట చెప్పాలనుకుంటున్నా. మీరు కోల్పోయిన వ్యక్తిని ఎవరూ తిరిగి తీసుకురాలేం. మీ కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ పూర్తిగా భర్తీ చేయలేరు. కానీ మీ బాధలో మీరు ఒంటరివారు కాదు. మీకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది. పోలీసు శాఖ అండగా ఉంటుంది. తెలంగాణ సమాజం అండగా ఉంటుంది" అని భరోసానిచ్చారు. "ఈ రోజు పోలీసు శాఖలో పనిచేస్తున్న ప్రతి అధికారి, ప్రతి సిబ్బందికి ఒక మాట.. మీ క్రమశిక్షణే మీ బలం. మీ నిజాయితీయే మీ గౌరవం. ప్రజలకు మీరు అందించే భరోసాయే మీకు లభించే గొప్ప గుర్తింపు. ప్రజల భద్రతకు మీరు అండగా నిలవండి. మీ సంక్షేమానికి, మీ కుటుంబాల భవిష్యత్తుకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. అమరులను గౌరవించడమంటే కేవలం నివాళులు అర్పించడం కాదు. అమరుల త్యాగాలను గౌరవించడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం కూడా అంతే ప్రాధాన్యమైనవి. ఖీతీఅవఅంశ్రీవూశ్రీఅఔఅస్త్ర అమలు చేసే విషయంలోనే అసలు విషయం దాగి ఉంది. లిసమస్య పరిష్కారమవుతుందని పోలీసులపై నమ్మకంతో వచ్చే సామాన్యులతో ఫ్రెండ్లీగా వ్యవహరించాలి. క్రిమినల్స్‌తో కఠినంగా వ్యవహరించాలి" అని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ంవశ్రీఖఅస్త్రుఖుణ+ూ సీవీ ఆనంద్ తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది అమరులైన పోలీసు కుటుంబాల సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు.

తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను దసరా వేళ కొందరు స్వార్థం కోసం ఇనుప బోనుల్లో బంధించారు

మూగప్రాణుల స్వేచ్ఛను హరిస్తూ, కాసుల వేటకు తెరలేపే అమానవీయ పోకడలను ఎవరూ ప్రోత్సహించవద్దు

- హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ వి. సజ్జనార్

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 21: ఆకాశంలో స్వేచ్ఛగా ఎగరాల్సిన తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను దసరా వేళ కొందరు స్వార్థం కోసం ఇనుప బోనుల్లో బంధించారు. మూగజీవులను హింసిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని మేం ముందుగానే స్పష్టంగా హెచ్చరించినప్పటికీ.. కొందరు పెడచెవిన పెట్టి ఆ నిస్సహాయ పక్షులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు అని హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ వి. సజ్జనార్ అన్నారు. అప్రమత్తమైన పౌరుల నుంచి అందిన పక్కా సమాచారంతో హైదరాబాద్ సిటీ పోలీసులు తక్షణమే స్పందించి, మూడు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు జరిపి మొత్తం 4 పాలపిట్టలను ప్రాణాలతో కాపాడారు అని తెలిపారు. లంగర్‌హౌస్ బాపుఘాట్ సమీపంలోని ఆలయం వద్ద ఇరుకైన బోనుల్లో నరకయాతన అనుభవిస్తున్న రెండు పాలపిట్టలను విడిపించి కేబీఆర్ పార్క్ అటవీ అధికారులకు అప్పగించగా.. ఛత్రినాక శ్రీ చిత్రగుప్త స్వామి ఆలయం వద్ద చెట్టుకు బోను వేలాడదీసి నిర్బంధించిన ఒక పాలపిట్టను, అలాగే మంగళహాట్ బాలాజీనగర్ గుడి సమీపంలో బోనులో ఉంచిన మరో పాలపిట్టను రెస్క్యూ చేసి ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. బాధ్యులపై అటవీశాఖ సమన్వయంతో కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పండుగ పేరుతో ఒక నిస్సహాయ పక్షిని బంధించి, ఆహార నీళ్లు లేకుండా చిత్రహింసలకు గురిచేసి చూడటం ఎవరికీ మంచి చేయదు.. ఇది మన సమాజానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ప్రాణభయంతో బోను చువ్వల మధ్య విలవిల్లాడుతున్న పక్షి రోదనలో శుభం ఎలా కనిపిస్తుంది? నిజమైన భక్తి అంటే జీవకారుణ్యమే తప్ప, ప్రకృతిని బందీ చేయడం కాదు! మూగప్రాణుల స్వేచ్ఛను హరిస్తూ, కాసుల వేటకు తెరలేపే ఇలాంటి అమానవీయ పోకడలను ఎవరూ ప్రోత్సహించవద్దు. వన్యప్రాణులకు హాని తలపెట్టే ఘటనలు ఎక్కడ కనిపించినా వెంటనే టోల్‌ఫ్రీ నంబర్లు 18004255364, 9803338666

లేదా డయల్ 112 కు సమాచారం అందించి బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని కోరుతున్నాం అని హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ వి. సజ్జనార్ అన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

-కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 21 : కరీంనగర్ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అడిషనల్ డీసీపీ వెంకటరమణ విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల నామావళిని చదివి వినిపించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. జిల్లా యంత్రాంగానికి పోలీస్ శాఖ వెన్నెముక వంటిదని, శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు, వారి పిల్లల విద్యాభివృద్ధి, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ. దేశ సమగ్రత, అంతర్గత భద్రత, ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అమరవీరుల త్యాగాలు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు అంకితభావంతో సేవలందించడమే వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం వారికి అందాల్సిన నష్టపరిహారాలను పూర్తి స్థాయిలో అందేలా చూస్తామన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 21 నుంచి 31 వరకు కమిషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, లఘు చిత్రాల పోటీలు, విద్యార్థులు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొని పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.

బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక పండుగ సాయన్న!

అక్టోబర్ 22న గ్రామగ్రామాన జయంతి వేడుకలు ఘనంగా -నిర్వహించాలి

కొల్లాపూర్‌లో పోస్టర్ ఆవిష్కరణ.. బహుజన సమాజానికి నాయకుల పిలుపు

చిన్నంబావి , అక్టోబర్ 21 (మీడియా టుడే తెలంగాణరాబిన్‌హుడ్‌గా ప్రజల్లో గుర్తింపు పొందిన పండుగ సాయన్న జయంతిని ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో ఘనంగానిర్వహించాలని తెనుగోళ్ల తాలూకా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన పండుగ సాయన్న జీవిత చరిత్రను, ఆయన పోరాట స్ఫూర్తిని, ఆశయాలను ప్రజల్లోకివిస్తృతంగా తీసుకెళ్లాలనే సంకల్పంతో కొల్లాపూర్‌లో జయంతి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కొల్లాపూర్‌లోని గంగాభవాని ఆలయ ప్రాంగణంలో తెనుగోళ్ల తాలూకా కమిటీ అధ్యక్షుడు గడ్డికోపులశివప్రసాద్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంనిర్వహించారు .ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పండుగ సాయన్న జయంతి కేవలం వేడుక మాత్రమే కాదని, బహుజన సమాజంలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించే గొప్ప సందర్భమని పేర్కొన్నారు. పండుగ సాయన్న స్ఫూర్తిని భావితరాలకు అందించాలి! పండుగ సాయన్న చరిత్రను ప్రతిఒక్కరూ తెలుసుకో వాలని ,ఆయనపేరున ంగ్రామగ్రామాన మారుమోగిం చాలని నాయకులు పిలుపు నిచ్చారు. బహుజన వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి జయంతివేడుకలను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రకటిం చిన నేపథ్యంలో, అక్టోబర్ 22న ప్రతి గ్రామంలో జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి పండుగ సాయన్నకు ఘననివాళులర్పించాలనిసూ చించారు .గ్రామగ్రామాన సాయన్న నినాదం.. బహుజన సమాజంలో నూతన చైతన్యం! పండుగ సాయన్న ఆశయాలు, ప్రజల్లో ఆయనకు ఉన్న గుర్తింపు, ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాల్సిన అంశాలనుయువతకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అన్నారు.

వికలాంగులకు ఉపాధి పనుల కేటాయింపు

కోదాడ, అక్టోబర్ 21 (మీడియా టుడే)-: కోదాడ మండల పరిధిలో గుడిబండ గ్రామంలో బుధవారం వీవీజీ రామ్‌జీ పథకంలో భాగంగా వికలాంగులకు ఉపాధి పనులు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య వికలాంగులు చేస్తున్న పనులను పరిశీలించి, వారికి ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా వికలాంగులకు ఉపాధి లభించడంతో పాటు ఆర్థికంగా తోడ్పాటు అందుతుందని సర్పంచ్ మందుల నాగయ్య తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకంలో భాగస్వాములై ఉపాధి పనుల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ భిక్షం పాల్గొన్నారు.

నేడు రవీంద్రభారతి లో పండుగల సాయన్న 174 వ జయంతి వేడుకలు

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 21 : పండుగల సాయన్న 174వ జయంతి వేడుకలు నేడు (ఈ నెల 22 తేదీన) రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లుకరీంనగర్ "మన ముదిరాజ్ మహాసభ " జిల్లా అధ్యక్షులు సిద్ధి సంపత్ ముదిరాజ్ తెలిపారు . ఈ వేడుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణ బుధవారం రోజున కరీంనగర్ లోని అదితి హోటల్ లో ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు మందా నగేష్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్ ముదిరాజ్ , ఉపాధ్యక్షులు మల్లేశం ముదిరాజ్ , ముదిరాజ్ పిట్టల మధు , ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ రంగరవేణి లక్ష్మణ్ ముదిరాజ్ మరియు పట్టణ 14 సంఘాల జేఏసీ అధ్యక్షులు చిక్కుడు రాజయ్య ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి నిమ్మల కిషన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ముదిరాజ్ కుల సంఘాలకు "మన ముదిరాజ్ మహాసభ " జిల్లా అధ్యక్షులు సిద్ధి సంపత్ విజ్ఞప్తి చేశారు.

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులకు ఘన నివాళి

- 154 మంది అమర పోలీసులకు ఎస్పీ రోహిత్ రాజు నివాళులు

భద్రాద్రి కొత్తగూడెం ,అక్టోబర్ 21(మీడియా టుడే): జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా 2025 సెప్టెంబర్ 1 నుంచి 2026 ఆగస్టు 31 వరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 154 మంది పోలీసుల పేర్లను ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ చదివి వినిపించారు. వీరిలో తెలంగాణకు చెందిన నలుగురు ఉన్నట్లు తెలిపారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా బలగాలతో జరిగిన ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన పది మంది పోలీసుల త్యాగానికి గుర్తుగా ఏటా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో అమర పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు .కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు డీకే స్నిగ్ధ రెడ్డి ఆర్థిక సాయం

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 21)

కర్ణాటకలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన వలస కూలీల కుటుంబాలను బీజేపీ జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధ రెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితుల బాధ వర్ణనాతీతమని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలు ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, బాధిత కుటుంబాల్లోని పిల్లల చదువులకు అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు జిల్లా కోశాధికారి మీర్జాపురం రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బలిగెరా నల్లరెడ్డి, గద్వాల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, కౌన్సిలర్ శాలన్న తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు దేశానికి గర్వకారణం -- వారి సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకం

అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా ఘనంగా స్మృతి పరేడ్

అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ... అమరవీరులకు ఘన నివాళులు : జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 21) దేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) సందర్భంగా బుధవారం జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలను స్మరించుకున్నారు. ప్రజల భద్రత, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం పోలీసులు ఎదుర్కొనే సవాళ్లు, విధి నిర్వహణలో ప్రదర్శించే ధైర్యసాహసాలు, అంకితభావం దేశ ప్రజలకు భరోసానిస్తాయని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణకు అంకితమైన అమరవీరుల త్యాగాలు పోలీస్ శాఖకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్ ఈ ఏడాది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వివిధ రాష్ట్రాలకు చెందిన 154 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు దేశ ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని వారి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని ఈ సంస్మరణ దినం సందేశాన్నిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె.శంకర్, గద్వాల డీఎస్పీ మొగిలయ్య సాయుధ దళాల డీఎస్పీ నరేందర్ రావు, అలంపూర్,గద్వాల శాంతినగర్ సీఐలు ప్రదీప్, శ్రీనివాస్, శంకర్, ఆర్‌ఐలు నరేష్, వెంకటేష్, హరీఫ్, ఆర్ ఎస్సైలు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐలు,వివిధ విభాగాల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
మీడియా టుడే
గురువారం, అక్టోబర్ 22, 2026

గోపాలపేటలో నూతన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభోత్సవం

గోపాలపేట మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 21:

గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించడమే లక్ష్యంగా గోపాలపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి. కేశవులు, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపడాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. పోతురాజు గోపాల్, ఎంగిరిగల్ల బాలచంద్రయ్య, పెద్ద వెంకన్న, దాసరి ఉష, మాబాలరాజు, గంధం నాగరాజు, యాప చెట్టు భాగ్యమ్మ, దేవన్న, ధన్వాడ జ్యోతి, నాగరాజు, బ్యాగ్యారి శాంతయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాలరాజు, ఏ. గోపాల్, మన్యం నాయక్, వల్లెపు మూర్తి, శగగల వెంకటయ్య, చనగల కొండయ్య, నాగరాజు గౌడ్, యాప చెట్టు ఓంకారం, కమ్మరి నాగన్న, శాంతయ్య, లక్ష్మీనారాయణ, కమ్మరి శంకర్, బాలపీరు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్ పేర్కొన్నారు

మహా లక్ష్మి ఆలయంలో ప్రత్యేకపూజలు

అన్న ప్రసాద వితరణ కొమురం భీమ్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21(మీడియా టుడే)

దేవి నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఆసిఫాబాద్ పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయంలో బుధవారం రోజున అమ్మవారికి మహిళలు ఆలయ అర్చకులు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థికి ఎమ్మెల్యే వీరేశం ఆర్థిక సహాయం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, అక్టోబర్ 21:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండలం కుంకుడుపాముల గ్రామానికి చెందిన వరకాల సాయి సిద్ధార్థ అనే బీటెక్ విద్యార్థికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆర్థిక సహాయం [illegible] కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న సాయి సిద్ధార్థ ఆర్థిక ఇబ్బందుల కారణంగా కళాశాల ఫీజు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, విద్యార్థిని తన నివాసానికి పిలిపించి, రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు.ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం కి విద్యార్థి సాయి సిద్ధార్థతో పాటు ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆపదలో మిత్రుడికి అండగా 2015--16 బ్యాచ్ విద్యార్థులు

గ్యాస్ లీకేజ్ ప్రమాద బాధిత కుటుంబానికి రూ.14,600 ఆర్థిక సాయం

చిలుకూరు,అక్టోబర్21 మీడియా టుడే

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వమని చాటుతూ 2015--2016 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ మిత్రుడు గుంజ శివకోటికి అండగా నిలిచారు. బేతవోలు గ్రామంలో ఇటీవల గ్యాస్ లీకేజ్ కారణంగా ఇంట్లో మంటలు చెలరేగి శివకోటి, ఆయన తల్లి గాయపడిన విషయం తెలుసుకున్న మిత్రులు స్పందించి, తమకు తోచినంత ఆర్థిక సాయం అందించారు.మిత్రుడి కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాన్ని గుర్తించిన బ్యాచ్ సభ్యులు పరస్పరం సహకరించుకుని మొత్తం రూ.14,600 సేకరించి శివకోటికి అందజేశారు. ఈ సహాయ కార్యక్రమంలో బాలురు, బాలికలు కలిసి పాల్గొని తమ స్నేహబంధాన్ని, సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఆపద సమయంలో బాధితులకు అండగా నిలవడం ద్వారా వారికి మనోధైర్యాన్ని కల్పించవచ్చని ఈ సందర్భంగా మిత్రులు తెలిపారు. కష్టకాలంలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ శివకోటి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.మిత్రుడి కష్టాన్ని తమ కష్టంగా భావించి స్పందించిన 2015--2016 బ్యాచ్ విద్యార్థుల సేవాభావంపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

గీతంలో సినీవారం 2026 ప్రారంభం

సృజనాత్మకత, సినిమా నిర్మాణ నైపుణ్యాలను పెంపొందించుకుంటున్న విద్యార్థులు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 21 :

ఎల్లప్పుడూ రొటీన్ చదువులతో విసిగిపోకుండా, కాస్త వైవిధ్యాన్ని చాటేలా సినీవారం 2026 కార్యక్రమానికి హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శ్రీకారం చుట్టింది. మీడియా సహకారంతో, గీతం విద్యార్థి విభాగం జి-స్టూడియో ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించింది. విద్యార్థుల సృజనాత్మకతను, సినిమా నిర్మాణ నైపుణ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన కార్యశాలలు, సినిమా ప్రదర్శనలు, ఫోటోగ్రఫీ ప్రదర్శనలు, ఆటలు, ముఖాముఖి వంటి ఆసక్తికరమైన కార్యక్రమాలతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవం సినీ పరిశ్రమ నిపుణులను, ఔత్సాహిక చిత్ర నిర్మాతలను ఒకచోట చేర్చి, సినిమాలోని వివిధ అంశాలపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది. విద్యార్థుల ఎంట్రీలను మూల్యాంకనం చేయడానికి ప్యూజిల్‌ఫిల్మ్స్ ఇండియా సౌజన్య రాయబారి ఆదిత్య భాల్ చౌదరి ఫోటోగ్రఫీ ప్రదర్శనను సందర్శించగా, డైరెక్టర్ నిఖిల్ నాదెళ్ల ఒక కార్యశాలను నిర్వహించారు. ఈ వేడుకకు వినోదాన్ని, ఉత్సాహాన్ని జోడిస్తూ, స్టార్ స్పిన్, బ్రెయిన్ ఇన్ ఎ కప్, ఫిస్ట్ అండ్ ఫింగర్స్, కప్ ఇట్, పోలరాయిడ్ ఫోటో బూత్ వంటి ఉత్సాహభరితమైన గేమ్ స్టాల్స్ కూడా ఈ కార్యక్రమంలో ఉన్నాయి. రెండవ రోజు (గురువారం) స్టోరీబోర్డింగ్ పోటీ, డాక్యుమెంటరీ ఫోటోగ్రాఫర్ కిషోర్ కృష్ణమూర్తి నిర్వహించే 'మీ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని డాక్యుమెంట్ చేయడం' అనే కార్యక్రమం, సంగీత స్వరకర్త తమన్ తో ముఖాముఖి ఉంటాయి. వర్ధమాన చిత్ర నిర్మాతల కథ చెప్పే ప్రతిభను, సృజనాత్మక దృష్టిని చాటిచెప్పే షార్ట్ ఫిల్మ్ పోటీకి చిత్ర నిర్మాత కృష్ణ చైతన్య అతిథిగా హాజరవుతారు. విద్యార్థులు ఈ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూ, పరిశ్రమ నిపుణులతో సంభాషిస్తూ, తమ సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. వారు ఈ విభిన్నమైన అభ్యాస అవకాశాలను ప్రశంసించడమే గాక, ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినందుకు విశ్వవిద్యాలయ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. సినీవారం 2026 ద్వారా, గీతం హైదరాబాదు విద్యార్థులకు సినిమాను అన్వేషించడానికి, ఆలోచనలను పంచుకోవడానికి, వారి సృజనాత్మక, సాంకేతిక సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఒక ఉత్తేజకరమైన వేదికను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

విజయ దశమి సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

నడిగూడెం, అక్టోబర్21 మీడియా టుడే:

దసరా పండుగను పురస్కరించుకొని మంగళవారం నడిగూడెం లోని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. విజయదశమి రోజున సాయిబాబా సమాధి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని నడిగూడెం సాయిబాబా మందిరంలో పాదుకుల ప్రదర్శన సాయి పాదుకులను తలపై పెట్టుకొని గుడి చుట్టూ ప్రదర్శన నిర్వహించారు.సాయి సేవా సమితి అధ్యక్షుడు పందిరి వెంకటరెడ్డి సభ్యులు మహేష్ ,దయాకర్, సూర్య ప్రకాశరావు మందిర పూజారి రాజశేఖర్ శర్మ పాల్గొన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో జమ్మి పూజ నిర్వహించారు. దేవాలయ పూజారి ఎస్బిఐ వరదాచార్యులు భక్తులచే షమీ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్ సేవల్లో చెరగని ముద్ర హెడ్ కానిస్టేబుల్ ఘడ్వాలే బాబుకు కన్నీటి వీడ్కోలు

- ఘడ్వాలే బాబు పోలీస్ శాఖలో అందించిన సేవలు చిరస్మరణీయం

- కుటుంబానికి అండగా ఉంటాం అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన జిల్లా ఎస్పీ.

భైంసా అక్టోబర్ 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో విషాదం నెలకొంది. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, పోలీస్ శాఖకు తన సేవలను అందించిన హెడ్ కానిస్టేబుల్ ఘడ్వాలే బాబు హెచ్‌సీ 2228 రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం పోలీస్ శాఖకు తీరని లోటని జిల్లా ఎస్పీజానకి షర్మిల పేర్కొన్నారు. పోలీస్ శాఖకు ఘడ్వాలే బాబు అందించిన సేవలను స్మరించుకున్నారు. ఒక పోలీస్ సిబ్బందిని కోల్పోవడం బాధాకరమని, ఆయన కుటుంబానికి ఈ సమయంలో అండగా నిలవడం శాఖ బాధ్యత అని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో అకాల మరణం నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గడపలే బాబు ప్రస్తుతం ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్నారు. విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో మంగళవారం రాత్రి భైంసా పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడి అకాల మరణం చెందారు.అయిన మరణవార్తతో పోలీస్ శాఖలో విషాదం అలుముకుంది సహచర పోలీస్ సిబ్బంది, అధికారులు ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో తమతో కలిసి పనిచేసిన సహచరుడిని కోల్పోవడం బాధాకరమని జిల్లా ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు.హెడ్ కానిస్టేబుల్ గడపలే బాబు స్వగ్రామమైన నిర్మల్ జిల్లా తానూర్ మండలం బెంబర్ గ్రామంలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జానకి షర్మిల, హాజరయ్యారు. బాబు పార్థివదేహంపై పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని భరోసా కల్పించారు. జిల్లా ఎస్పీఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ.. హెడ్ కానిస్టేబుల్ గడపలే బాబు అకాల మరణం పోలీస్ శాఖకు తీరని లోటు అని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీస్ ఉద్యోగి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ సమాజానికి సేవలు అందిస్తారని, అటువంటి సిబ్బందిలో ఒకరైన గడపలే బాబును కోల్పోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.హెడ్ కానిస్టేబుల్ ఘడ్వాలేబాబు పోలీస్ శాఖలో పనిచేస్తూ తనకు అప్పగించిన విధులను నిర్వర్తించారని, ఆయన అందించిన సేవలను సహచరులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని తెలిపారు. ఆయన మృతి కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగిల్చిందని, ఈ బాధ నుంచి వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుడి కుటుంబానికి పోలీస్ శాఖ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని, విధి నిర్వహణలో తమ సహచరుడిని కోల్పోయిన ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి అండగా నిలుస్తామని ఎస్పీ భరోసా ఇచ్చారు. గడపలే బాబు ఆత్మకు శాంతి చేకూరాలని,

ఆయన కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ ఎస్. సాయికిరణ్, ఐపీఎస్, ముధోల్ సీఐ రవీందర్ నాయక్, తానూర్ ఎస్సై షేక్ జుబేర్ ఖాన్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దండేకర్ సాయికుమార్, పోలీస్ శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది, బంధుమిత్రులు పాల్గొన్నారు. ఘడ్వాలేబాబు పార్థివదేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.విధి నిర్వహణలో తన వంతు బాధ్యతలు నిర్వర్తించిన గడపలే బాబు అకాల మరణం పోలీస్ శాఖతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు తీరని లోటుగా మిగిలింది. ఆయన సేవలను సహచరులు స్మరించుకుంటూ కన్నీటి వీడ్కోలు పలికారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

మాజీ ట్రై కార్ చైర్మెన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్



త్రిపురారం మండలం, నల్లగొండ జిల్లా బ్యూరో

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని మాజీ ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ అన్నారు బుధవారం త్రిపురారం మండలం లోని పెద్దదేవలపల్లి ,బాబు సాయి పేట గ్రామలలో పట్టభద్రులబద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.అనంతరం పార్టీ శ్రేణులకు, యువకులకు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు నమోదు జరిగేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు.రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వైద్యులు, ఇతర అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారిని నేరుగా కలిసి ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు పూర్తయ్యే వరకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇంటింటికీ వెళ్లి కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హులైన పట్టభద్రులు దసరా సెలవుల సందర్భంగా స్వగ్రామాలకు వచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, వారిని సంప్రదించి ఓటు నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని రాంచందర్ నాయక్ పిలుపునిచ్చారు. ప్రతి అర్హుడైన పట్టభద్రుడిని గుర్తించి ఓటు నమోదు చేయించే బాధ్యతను పార్టీ శ్రేణులు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ యొక్క కార్యక్రమాలలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చందు నాయక్, మండల నాయకులు బైరం కృష్ణ, అనుములశ్యాంసుందర్ రెడ్డి, అనుముల సుధాకర్ రెడ్డి, పెద్ద దేవలపల్లి సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల నాయకులు మెండె వీరయ్య బొడ్డు సాయిలు ఉల్లెందుల నాగయ్య ఉల్లెందుల ఎల్లయ్య దైద రవి సింగం సైదులు తాటికొండ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

విజయాలు, సుఖసంతోషాలు అందరికీ కలగాలి

వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శమీ పూజ- ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 21

ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు వెల్లివిరిసి, కుటుంబాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం సంఘం ప్రాంగణంలో శమీ పూజను సంప్రదాయబద్ధంగా నిర్వహించి పండుగ శోభను చాటారు. సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్ట స్థానం కలిగిన విజయదశమి పండుగను భక్తిభావంతో జరుపుకుంటూ, శుభం, విజయం, అభ్యున్నతికి ప్రతీకగా భావించే శమీ పూజలో సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. సంఘ సభ్యులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం అభివృద్ధి సాధించాలని, సమాజంలో ప్రేమాభిమానాలు, ఐకమత్యం వెల్లివిరియాలని కోరుకున్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని, వాటిని పరస్పర ఆత్మీయతతో జరుపుకోవడం సామాజిక బంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఈ వేడుకలు చాటి చెప్పాయి. శమీ పూజతో విజయదశమి వేడుకలకు ఆధ్యాత్మిక శోభ చేకూరింది. ఈ కార్యక్రమంలో సంఘం ట్రెజరర్ సిద్ధారి స్వామి రావు, జాయింట్ సెక్రటరీ పల్లెపాటి విద్యాసాగర్ రావు, ఈసీ సభ్యులు లింగంపెల్లి పాపారావు, తక్కళ్లపెల్లి అమృత రావు, పిన్నింటి

వెంకటేశ్వర్ రావు, గంద్ర గోపాల్ రావు, గుజ్జ గోపాల్ రావు, స్పెషల్ ఇన్వైటీ పల్లెపాటి బాలకిషన్ రావుతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎండుతున్న పంటలకు సాగునీరు ఎక్కడ ఉత్తమ్?

కొత్త లిఫ్టులు రైతుల ప్రయోజనం కోసమా? మీ కమిషన్ల కోసమా ఉత్తమ్?

ఎల్34, ఎల్35 ఎల్36 లిఫ్ట్‌ల ద్వారా వెంటనే సాగునీరు విడుదల చేయాలి - ఎండుతున్న పంటలను కాపాడాలి

చెరువులు నిండేదాకా సాగర్ నీరు ఆగొద్దు... రైతులకు అన్యాయం జరగొద్దు!

నడిగూడెం ఇరిగేషన్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ నేతల ధర్నా ఢ నిరసన

ఉప కార్య నిర్వహణ ఇంజనీర్ కు వినతిపత్రం అందచేత - బిమాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్



నడిగూడెం, అక్టోబర్ 21. మీడియా టుడే:

నడిగూడెం మండల రైతాంగానికి తక్షణమే సాగునీరు అందించి, ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తూ కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారు నడిగూడెం మండల కేంద్రంలోని నీటిపారుదల శాఖ ఉప కార్యనిర్వాహక ఇరిగేషన్ కార్యాలయం వద్ద రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాగునీటి సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేసి అధికారులకు వినతి పత్రం అందించారు. ఎల్34, ఎల్35, ఎల్36 లిఫ్ట్‌ల ద్వారా వెంటనే నీటిని విడుదల చేసి, నడిగూడెం మండలంలోని ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. అప్పులు చేసి రైతులు పంటలు పండిస్తున్న సమయంలో సాగునీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొనడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, అధికారులు ఇకనైనా స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం రైతుల సాగునీటి సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పంటలు సాగు చేసిన రైతులకు సకాలంలో నీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందుబాటులో ఉన్న లిఫ్టులు, ప్రాజెక్టులు, కాలువల ద్వారా నీటిని విడుదల చేసి పంటలను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నడిగూడెం ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తుంటే, నీటిని పక్కనే ఉన్న ఖమ్మం జిల్లా పాలేరు ప్రాంతానికి తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా నీటి పంపిణీ చేపట్టడం వల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. "మత్తు నిద్రలో ఉన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికైనా మేల్కొని నడిగూడెం రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించాలి" అని బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. చెరువులు నిండి పంటలకు నీరు అందుతుందని ఆశించిన రైతులకు నిరాశ ఎదురవుతోందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎల్34, ఎల్35 ఎల్36 తదితర లిఫ్ట్‌ల ద్వారా సమృద్ధిగా నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రకటనలు చేయడం కంటే, క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడే చర్యలు తీసుకోవడం ముఖ్యమని ఆయన అన్నారు. ఇప్పటికే సాగు చేసిన పంటలకు అవసరమైన నీటిని సకాలంలో అందించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను సమర్థంగా వినియోగించి, చెరువులను నింపి, ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. సాగునీటి సమస్యపై ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు నీటిపారుదల శాఖ అధికారికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరారు.

నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి 25 గుంటల భూమి విరాళ

చిలుకూరు,అక్టోబర్ 21 మీడియా టుడే

చిలుకూరు మండలం ఆచార్యులగూడెం గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన దుస్స వెంకట రామనరసయ్య 25 గుంటల వ్యవసాయ భూమిని బుధవారం విరాళంగా అందజేశారు. గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపడేందుకు సబ్‌స్టేషన్ నిర్మాణం దోహదపడుతుందనే ఉద్దేశంతో ఆయన భూమిని అందించేందుకు ముందుకొచ్చారు.గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ భూమిని విరాళంగా ఇవ్వడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

భూమి దాతకు అభినందనలు

గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి, విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం విలువైన 25 గుంటల భూమిని విరాళంగా అందించిన దుస్స వెంకట రామనరసయ్య

సేవాభావం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామాభివృద్ధికి ఆయన అందించిన ఈ సహకారం మరువలేనిదని, ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, వీరయ్య ,నర్సిరెడ్డి, బిక్షం,లక్ష్మి నర్సయ్య,లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

భైంసాలో వైభవంగా దుర్గామాత నిమజ్జనోత్సవం

- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు భక్తి పాటలకు యువత ఉత్సాహంగా నృత్యాలు.

భైంసా అక్టోబర్ 21 మీడియా టుడే జిల్లా ప్రతినిధి
పట్టణంలో దుర్గామాత నిమజ్జనోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, హిందూ వాహిని సభ్యులు పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించి, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన సేవలునిమజ జనోత్సవానికి హాజరైన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివిధ సేవా సంఘాల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఆహారాన్ని పంపిణీ చేస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు. సేవా సంఘాల ప్రతినిధులు భక్తులకు అన్నదానం అందించి తమ వంతు సహకారం అందించారు. నిమజ్జన శోభాయాత్రలో డీజేల్లో భక్తి పాటలు మార్మోగాయి. భక్తి గీతాల నడుమ యువత ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అమ్మవారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు భక్తిపారవశ్యంలో నిమజ్జ నోత్సవంలో పాల్గొని దుర్గామాతకు ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తి, ఐకమత్యం, సేవాభావం కలగలిసిన దుర్గామాత నిమజ్జనోత్సవం భైంసా పట్టణంలో ఉత్సాహభరిత వాతావ రణంలో సాగింది.

దసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

చెడుపై మంచి విజయానికి ప్రతీక విజయదశమి

ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి -పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 21 :
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, ధర్మానికి విజయద్వారంగా నిలిచే విజయదశమి పండుగను పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలో దసరా సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం సాయంత్రం మైత్రి స్టేడియంలో నిర్వహించిన దసరా వేడుకల్లో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ వేడుకల్లో భాగంగా తొలుత జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద నిర్వహించిన ధ్వజారోహణ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన షమీ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి స్థానిక ప్రజాప్రతినిధులు, పురప్రముఖులతో కలిసి మైత్రి స్టేడియంలో నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమానికి హాజరయ్యారు. రావణాసుర దహనంతో చెడుపై మంచి సాధించిన విజయాన్ని చాటుతూ నిర్వహించిన ఈ వేడుకలు ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దసరా పండుగ ధర్మం, ధైర్యం, న్యాయం, సత్యం వంటి సద్గుణాలకు ప్రతీక అని పేర్కొన్నారు. రావణాసుర దహనం మనలోని చెడు ఆలోచనలు, అహంకారం, అన్యాయాలను విడిచిపెట్టి మంచిని ఆచరించాలనే సందేశాన్ని అందిస్తుందని తెలిపారు. దసరా వేడుకలతో మైత్రి స్టేడియం పండుగ శోభను సంతరించుకోగా, రావణాసుర దహన కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు, ప్రజలు ఈ సంబరాల్లో పాల్గొన్నారు.

జిల్లెల్లగూడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా జమ్మి పూజ

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

- ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 21 న్యూస్
విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లెల్లగూడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జమ్మి పూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లెల్లగూడతో పాటు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో జమ్మి పూజలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడంతో ఆలయ పరిసరాలు పండుగ సందడితో కళకళలాడాయి. విజయదశమి పండుగ చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రజలు విశ్వసిస్తారు. ఈ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ ప్రజలు సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అర్కాల భూపాల్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, అర్కాల కామేష్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. శక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులు పండించిన పంటలు సమృద్ధిగా చేతికి రావాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఎల్‌నినో ప్రభావం తగ్గి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారి రైతులకు మేలు జరగాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని భగవంతుడిని ప్రార్థించారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరికీ విజయాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో, అర్కాల భూపాల్ రెడ్డి, అర్కాల కామేష్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, చారి, యాదగిరి, జంగారెడ్డి, శేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ బరిలో దిగనున్న ముగ్గురు మొనగాళ్లు

ఖమ్మం గ్రానైట్స్ మార్కర్స్ యూనియన్

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)
ఖమ్మం : ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సాంప్రదాయం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కార్తీకమాసం సందర్భంగా ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతున్నది. కాబట్టి పాలకవర్గ సభ్యులు ఎన్నుకొని నవంబర్ 17 వ తారీకు రెండు సంవత్సరాలు పూర్తి అయిపోతాయి గౌరవ సలహాదారులు నరేందర్ మరో సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ అక్టోబర్ 20 వ తారీకు విజయదశమి పండుగ సందర్భంగా ఖమ్మం గ్రానైట్ మార్కర్ ఎలక్షన్ కోసం నోటిఫికేషన్ రిలీజ్ చేయడం జరిగినది. నవంబర్ ఆరో తారీకు నామినేషన్ తొమ్మిదో తారీఖు విత్ డ్రా చేయడం జరుగుతున్నది ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ లో ప్రెసిడెంట్ గా ముగ్గురు అభ్యర్థులు పోటీ పడనున్నారు. పోటీపడే అభ్యర్థులకి 9 వ తారీకు గుర్తులు కేటాయించడం జరుగుతుంది. ఎలక్షన్ కోసం పోటీ పడే వ్యక్తులు నువ్వు నావత్ కిషన్ ఎస్.కె పాష కే వెంకటేష్ పోటీ పడుతున్నారు. ఎవరు గెలిచిన రెండు సంవత్సరాలు అధ్యక్షుడు పదవి లో ఉంటారు. మిగతా అన్ని పోస్టులు నవంబర్ 17 వ తారీకు అదేరోజు ప్రకటిస్తారు.

విద్యార్థిని వర్షిణికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించిన బండి రమేష్



కూకట్‌పల్లి, అక్టోబర్ 21 (మీడియా టుడే):
కూకట్‌పల్లిలోని శ్రీ హేమ దుర్గా భవన్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ తన సేవా సంస్థ ద్వారా బీటెక్ ఫస్టియర్ విద్యార్థిని డి. వర్షిణికి కళాశాల విద్య కోసం రూ.15,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో విద్యార్థులకు తన వంతు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం, విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడటం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు కావేటి నాగార్జున, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, నరసింహా యాదవ్, ముస్తఫా, రమణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, అక్టోబర్ 21, (మీడియా టుడే ప్రతినిధి)
దసరా పండుగ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారిని మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ గారికి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతికగా విజయదశమి పండుగ జరుపుకుంటాం

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే అక్టోబర్ 21:
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయ దశమి పండుగనుజరు పుకుంటామని, చెడును దూరం చేసి మంచితో స్నేహం చేయడమే దసరా పండుగ ముఖ్య ఉద్దేశమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం విజయదశమి సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ వధ, దసరా ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్‌లతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. మున్సిపల్ పాలకవర్గం సమక్షంలో ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు దసరా పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. జమ్మి చెట్టును పూజించడం, పెద్దల ఆశీర్వాదాలు తీసుకోవడం తెలంగాణ ప్రజల ఆచారమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటని, భూపాలపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సింగరేణి, జెన్‌కోతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో భూపాలపల్లి జిల్లాను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. లిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ" మాట్లాడుతూదసరా పండుగ చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. రావణ దహనం ద్వారా చెడును అంతం చేయాలనే సందేశంతో పాటు మనలోని అహంభావం, దురాశ, అసత్యం వంటి దుర్గుణాలను తొలగించుకోవాలనే నైతిక సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మండలంలో దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, విజయాలు, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. లిజిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించడం, పుట్టిన గడ్డను గౌరవించడం తెలంగాణ ప్రజల ప్రత్యేకత అని అన్నారు. ప్రకృతితో మమేకమై పండుగలను జరుపుకోవడం మన సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ మహిళా శక్తిని గౌరవించడంతో పాటు, మహిళల అభ్యున్నతికి తోడ్పడటం, వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కల్పించడం వంటివిలువలన ూచాటుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు పాలకవర్గం, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ

ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలింపు

నడిగూడెం--బృందావనపురం గ్రామాల మధ్య రెండు ద్విచక్ర వాహనాలు ప్రమాదానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటనలో గోపాలపురం, నడిగూడెం గ్రామాలకు చెందిన బైకర్లు గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ప్రమాదం ఎలా జరిగింది, క్షతగాత్రుల వివరాలు, వారి ఆరోగ్య పరిస్థితి తదితర పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

విజయదశమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 21 న్యూస్

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సీఎల్పీ నేత శ్రీ కుందూరు జానారెడ్డి, రాజ్యసభ సభ్యులు శ్రీ వేం నరేందర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే శ్రీ కుందూరు జయవీర్ రెడ్డిలను కలిసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక భేటీ పండుగ వాతావరణంలో ఆత్మీయంగా సాగింది.

మంత్రి శ్రీధర్ బాబుకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 21 న్యూస్
రాష్ట్ర సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబును రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక భేటీ పండుగ శుభాకాంక్షల నేపథ్యంలో ఆత్మీయంగా సాగింది.

పాశమైలారంలో పల్లె వాతావరణం ఉట్టిపడేలా దసరా ఉత్సవాలు

- రావణ దహనం చేసిన కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 21 :
పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాశమైలారం గ్రామంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పటాన్‌చెరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు పల్లె సంప్రదాయాలు ఉట్టిపడేలా సాగాయి. ఉత్సవాలకు గ్రామస్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రావణ దహనం చేశారు. అనంతరం ప్రజలతో కలిసి దసరా వేడుకల్లో పాల్గొని అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీ అంజిరెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 21 :
దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని రామచంద్రాపురంలోని నివాసంలో దసరా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరిలు హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. మీ ఆత్మీయతకు, అభిమానానికి ధన్యవాదాలు తెలుపుతూ, మీకు, మీ కుటుంబ సభ్యులకు విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. అమ్మవారి ఆశీస్సులతో మీ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము. పలువురు నాయకులు పాల్గొన్నారు.

బసవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి పాలాభిషేకం పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు

చిలుకూరు అక్టోబర్ 21 (మీడియా టుడే-:)

చిలుకూరు మండలం రామాపురం గ్రామంలో బుధవారం అయ్యప్ప స్వామి మందిరంలో బసవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా స్వామివారి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం పల్లవి సేవ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దుర్గామాత భక్తులు అయ్యప్ప మాల ధారణ ధరించిన భక్తులు బసవయ్య గురుస్వామి, రాయబారపు వెంకటరమణ స్వామి, నాగరాజు స్వామి, మహేష్ స్వామి, వేమూరి లక్ష్మణ్ స్వామి, బసవయ్య స్వామి, వేమూరి జానకి స్వామి, అమరగాని నరసింహారావు స్వామి, నర్సింగ్ శ్రీను స్వామి, చారి, సోమయ్య స్వామి, జల్ల పెల్లి నరేష్ స్వామి, పోలంపల్లి సైదులు స్వామి, సాయి స్వామి, శ్రీను స్వామి, వెంకటేశ్వర్ల స్వామి, కలకోవ కోటయ్య స్వామి, అమరగాని మనోజ్ చంద్ర స్వామి, భారీ రామారావు స్వామి, అమర గాని కృష్ణస్వామి, అయ్యప్ప మాలధారణ ధరించిన భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మర్ణ దినోత్సవం

- పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం -- వారి సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకం.
- ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలను ఎప్పటికీ మరువం.
- ప్రజలకు నిబద్ధతతో సేవ చేయడమే అమరవీరులకు నిజమైన నివాళి.
- అమరవీరుల త్యాగం వృథా కానివ్వం.. -- ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం..
- చట్టాన్ని గౌరవిస్తాం.. న్యాయాన్ని పరిరక్షిస్తాం.. ప్రజాసేవలో ముందుంటాం..
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్.

సూర్యాపేట, అక్టోబర్ 21. మీడియా టుడే:
ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పిస్తూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో అమరులైన పోలీసు వీరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం, పోలీసు ఫ్లాగ్ డే సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. విది నిర్వహణలో దేశ వ్యాప్తంగా ప్రాణాలు అర్పించిన 154 మంది అమరవీర జవాన్ ల పేర్లను అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి స్మరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కేవలం గతంలో ప్రాణత్యాగం చేసిన పోలీసు వీరులను స్మరించుకునే రోజు మాత్రమే కాదని, వారి త్యాగాల నుంచి స్ఫూర్తి పొంది ప్రజలకు మరింత నిబద్ధతతో సేవలు అందించాలని ప్రతిజ్ఞ చేసే రోజని పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబాలతో ప్రశాంతంగా జీవించడానికి, సమాజంలో శాంతిభద్రతలు కొనసాగడానికి, మహిళలు, పిల్లలు, వృద్ధులు భయం లేకుండా జీవించడానికి పోలీసు సిబ్బంది నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. పోలీసు ఉద్యోగం కేవలం ఒక ఉద్యోగం కాదని, అది బాధ్యత, నిబద్ధత, సేవాభావంతో కూడిన పవిత్రమైన వృత్తి అని అన్నారు. విధి నిర్వహణలో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ఎదురవుతుందో తెలియని పరిస్థితుల్లోనూ ప్రజల రక్షణే లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతారని పేర్కొన్నారు. పోలీసు యూనిఫాం కేవలం దుస్తులు మాత్రమే కాదని, ప్రజలు పోలీసు శాఖపై ఉంచిన నమ్మకానికి, గౌరవానికి ప్రతీక అని తెలిపారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు. సూర్యాపేట గడ్డపై ప్రాణత్యాగం చేసిన పోలీసు వీరులు. తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పై నక్సల్స్ చేసిన దాడిలో హెడ్ కానిస్టేబుల్ బడే సాహెబ్ అమరుడైనారు. సూర్యాపేట పట్టణంలోని హైటెక్ బస్టాండ్ వద్ద 2015 ఏప్రిల్ 2న వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులపై ఉగ్రవాదులు దాడిలో కానిస్టేబుల్ ఎం. లింగయ్య, హోంగార్డు కె. మహేష్ తమ ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శీలం కమలాకర్ ను కారు ఢికొనడంతో అమారులైనారు. ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వారి త్యాగం పోలీసు శాఖకు, వారి కుటుంబాలకు తీరని లోటని పేర్కొన్నారు. వారి పేర్లను స్మరించుకోవడం అంటే కేవలం వారి సేవలను గుర్తుచేసుకోవడం మాత్రమే కాదని, ప్రజల భద్రత కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండే పోలీసు ధర్మాన్ని గుర్తుచేసుకోవడమని అన్నారు. అమరులైన పోలీసు వీరుల త్యాగాలు ఎప్పటికీ వృథా కావని, వారి ధైర్యం, కర్తవ్యనిష్ఠ, సేవాభావం నేటి పోలీసు సిబ్బందికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ప్రజల ప్రాణాలను, ఆస్తులను రక్షించడంలో ప్రతి పోలీసు సిబ్బంది అంకిత భావంతో పనిచేస్తూ అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.. విధి నిర్వహణలో ఒక పోలీసు అధికారి లేదా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినప్పుడు వారి కుటుంబం అపారమైన బాధను ఎదుర్కొంటుందని ఎస్పీ పేర్కొన్నారు. ఒక కుటుంబం తన ఆత్మీయుడిని, ఒక భార్య తన జీవిత భాగస్వామిని, ఒక తల్లి తన బిడ్డను, ఒక చిన్నారి తన తండ్రిని కోల్పోయే పరిస్థితి ఎంతో బాధాకరమని అన్నారు. అమరవీరుల కుటుంబాలు ఎదుర్కొనే బాధను ఏ మాటలూ పూర్తిగా తీర్చలేవని, వారు కోల్పోయిన ఆత్మీయుల స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని తెలిపారు. అయితే, వారి కుటుంబాల సంక్షేమాన్ని పరిరక్షించడం, వారి పిల్లల భవిష్యత్తుకు అండగా నిలవడం, వారు గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేలా సహకరించడం పోలీసు శాఖ బాధ్యత అని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి త్యాగాలను గౌరవిస్తూ వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అమరవీరుల కుటుంబాలను గౌరవించడం, వారి సేవలను భావితరాలకు తెలియజేయడం మనందరి నైతిక బాధ్యత అని అన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే అమరవీరులకు నిజమైన నివాళి, పోలీసు అమరవీరులకు నిజమైన నివాళి కేవలం పుష్పగుచ్ఛాలు సమర్పించడం, స్మారక చిహ్నాల వద్ద నివాళులర్పించడం మాత్రమే కాదని, విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా, మానవీయ దృక్పథంతో నిర్వహించడమేనని ఎస్పీ స్పష్టం చేశారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కల్పించాలని, మహిళలు, పిల్లలు, వృద్ధులు, బలహీన వర్గాలకు భరోసా ఇవ్వాలని సూచించారు. నేరస్తుల పట్ల చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తూనే, అమాయక ప్రజల పట్ల గౌరవం, సహానుభూతితో వ్యవహరించాలని తెలిపారు. పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు ప్రతి అధికారి, సిబ్బంది తమ ప్రవర్తనలో పారదర్శకతను, విధి నిర్వహణలో నిబద్ధతను ప్రదర్శిం చాలని అన్నారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరి స్తూ, బాధితులకు అండగా నిలుస్తూ, ప్రజలకు అందు బాటులో ఉండే పోలీసింగ్‌ను కొనసాగించాలని సూచించారు . ప్రస్తుత కాలంలో నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకుంటూ సైబర్ నేరాలను అరికడుతున్నం అని ఎస్పీ తెలిపారు. సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. యువతను మాదకద్రవ్యాల ముప్పు నుంచి కాపాడేందుకు సమష్టిగా కృషి చేయాలని, నేరాల నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తన విధిని ప్రజాసేవగా భావించి పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పోలీసు శాఖపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని మరింత పెంపొందిస్తూ, సమాజంలో శాంతి, భద్రతలకు భరోసా కల్పించాలని తెలిపారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం.. పోలీసు అమరవీరులు తమ ప్రాణాలను అర్పించి పోలీసు శాఖ గౌరవాన్ని నిలబెట్టారని, నేటి పోలీసు సిబ్బంది తమ నిబద్ధత, నిజాయితీ, కర్తవ్యనిష్ఠతో ఆ గౌరవాన్ని మరింత పెంచాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అమరవీరుల స్మారక చిహ్నం వద్ద అర్పించే నివాళి కార్యక్రమానికే పరిమితం కాకుండా, వారి త్యాగాలు ప్రతి పోలీసు అధికారి ఆలోచనల్లో, ప్రవర్తనలో, విధి నిర్వహణలో ప్రతిరోజూ ప్రతిబింబించాలని అన్నారు. అమరవీరుల ధైర్యం మనకు ఆదర్శం కావాలని, వారి త్యాగం మనకు స్ఫూర్తినివ్వాలని, వారి సేవాభావం మనకు మార్గదర్శకంగా నిలవాలని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ తరఫున విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన ప్రతి పోలీసు వీరుడికి హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు తెలిపారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు గౌరవ పూర్వక వందనాలు తెలియజేస్తూ, వారి త్యాగాలను ఎప్పటికీ మరువబోమని స్పష్టం చేశారు. స్మృతి పరేడ్‌కు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ జానయ్య పరేడ్ కమాండర్‌గా వ్యవహరించగా, కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను ఆర్మడ్ డీఎస్పీ నరసింహాచారి నిర్వహిచారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమరులైన పోలీసు వీరులకు ఘనంగా నివాళులర్పించారు.స్మృతి పరేడ్‌లో పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమంలో పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకట రమణ, డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, నరసిం హాచారి, ఇన్‌స్పెక్టర్లు రామారావు, శివకుమార్, వెంకటయ్య, నాగేశ్వరరావు, ఉపేందర్ రావు, చరమందరాజు, ప్రతాపలింగం, రామకృష్ణ రెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, నారాయణ రాజు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు, పోలీస్ సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రెటరీ కిరణ్, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, పౌరులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం : జిల్లా ఎస్పీ

చందుర్తి మండలం లింగంపేట అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించి, నివాళులర్పించిన జిల్లా ఎస్పీ

పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ, వారి కుటుంబ సభ్యులను ఎస్పీ మహేష్ బి.గితే పరామర్శ

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 21
: శాంతి భద్రతల పరిరక్షణకై విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ మహేష్ బి గితె పేర్కొన్నారు.జిల్లాలోని చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో ఉన్న పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) నిర్వహించి, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శ్రస్త్" నిర్వహించి, మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన 154 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.....శాంతి భద్రతల పరిరక్షణకై సవాళ్లను ధీటుగా ఎదురించి, ప్రాణాలను సైతం త్యాగం చేసి, విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని పేర్కొన్నారు. జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని, వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, విధి నిర్వహణలో భాగంగా ఎన్నో జఠిలమైన సవాళ్లు ఎదురవుతున్నా అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామని అన్నారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహార కాస్తున్న సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు, వారి యొక్క సమస్యలను ఎస్పీ ఆరా తీశారు.వారు విన్నవించిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందజేశారు. పోలీస్ అమం ́వీరులను స్మరిస్తూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ, క్యాండిల్ ర్యాలీ, రన్, ఓపెన్ హౌస్, వ్యాసరచన పోటీలు, ఫోటో, వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సిఐ లు, ఆర్ఐ లు,ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జమలాపురం పల్లె దవాఖానలో కుష్టి వ్యాధి పై అవగాహన

జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

మీడియా టుడే ఎర్రుపాలెం:
జాతీయ కుష్టు నిర్మూలన లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలను వైద్యులు సందర్శించినప్పుడు వారికి సహకరించి చికిత్స చేయించుకోవాలని స్థానిక సర్పంచి తాళ్లూరి నిర్మల కుమారి పేర్కొన్నారు.ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలోని పల్లె దవాఖాన ఆయుష్మాన్ భవనం నందు బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి స్థానిక సర్పంచి హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 22వ తేదీ నుంచి నవంబర్ 4వ తేదీ వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలనకై ఆరోగ్య సిబ్బంది తమ గ్రామాలను సందర్శించినప్పుడు మీ మీ సమస్యలను వారికి తెలియజేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుకొవలని కోరారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత పరీక్షలు చేసేందుకు వైద్యులు అందుబాటులో ఉంటారని అందుకు మీరందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులలో ఎవరికైనా స్పర్శ లేని రాగి, లేదా గోధుమ రంగు, చెమట రాకుండా ఉన్న మచ్చలు,కాళ్లు చేతుల్లో తిమ్మిర్లు లాంటి లక్షణాలు కనిపిస్తే వారికి కుష్టి వ్యాధి సోకినట్లుగ అనుమానించి వెంటనే బనిగింఢ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తారు .ప్రాథమిక దశలో వ్యాధిని గుర్తిస్తే వ్యాధిగ్రస్తులకు బహుళ ఔషధ చికిత్స (ఎం డి టి) ద్వారా పూర్తిగా వ్యాధిని నిర్మూలించుటకు సాధ్యపడుతుందన్నారు. వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో అంగవైకల్యం ఏర్పడుతుందని,పై లక్షణాలు ఉన్న

వారు తక్షణమే ఆశా కార్యకర్తలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శాయిరెడ్డి, ఆశ కార్యకర్తలు ఎస్.కె సునీత, నాగమణి, వరలక్ష్మి, బి సునీత మరియు గ్రామ ప్రజలు తదితరులు

కూకట్‌పల్లిలో ఘనంగా దసరా వేడుకలు

కూకట్‌పల్లి: విజయదశమి సందర్భంగా కూకట్‌పల్లి రామాలయం వద్ద నిర్వహించిన రావణ దహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, నాయినేని తులసీరావు, స్థానిక నాయకులు,

భక్తులు పాల్గొన్నారు.



వెల్లంకిలో ఘనంగా విజయదశమి ఉత్సవాలు

యాదాద్రి భువనగిరి జిల్లామీడియా టుడే,అక్టోబర్ 21:రామన్నపేట, ప్రతినిధి
రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ భవనంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి ఈడెం రాధా శ్రీనివాస్ ఆయుధ పూజ చేసి జమ్మి చెట్టు వద్దకు ఊరేగింపుగా వెళ్లి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్, వార్డు సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులందరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని రైతాంగానికి మంచి జరిగి పాడిపంటలతో విలసిల్లాలని విజయదశమి సందర్భంగా ఆ భగవంతుని ప్రార్థించి కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

ఘనంగా ముగియనున్న దేవీ శరన్నవ నవరాత్రి ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించినటువంటి

రామాపురం గ్రామం కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ

చిలుకూరు,అక్టోబర్ 21 మీడియా టుడే
చిలుకూరు మండలంలోని రామాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి గ్రామ ప్రజలంతా కలిసి కులమత బేధాలు లేకుండా కలిసికట్టుగా పూజలు నిర్వహించారు ఈ నవరాత్రి ఉత్సవాలను ఏర్పాటు చేసినటువంటి కమిటీ సభ్యులు గ్రామంలోని అన్ని పార్టీల పెద్దలను మహిళలను ఆహ్వానించి పూజలో పాల్గొనేటట్లు చేసి దేవి ఆశీస్సులు పొందుకునేలాగా ఏర్పాట్లు అందించారు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనమైన ఏర్పాట్లతో తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు చేసి అర్చనలు నిర్వహించారు ప్రతిరోజు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి అమ్మవారి దగ్గరికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది చివరి రోజు ప్రత్యేక పూజలు హారతులు నిర్వహించి ఉత్సవాలకు ముగింపు ముగింపు పలకబోతున్నారు అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అమ్మవారి తొమ్మిది రోజుల పూజలకు అలంకరించినటువంటి పట్టుచీరలను వేలంపాటలో వేయగా రెండువేల నుండి 22 వేల వరకు వేలం పాట పాడి భక్తులు సొంతం చేసుకున్నారు చివరి చీరను 22 వేలకు వేముల శ్రీను ధర్మపత్ని కవిత సొంతం చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో రామపురం టిడిపి సీనియర్ నాయకులు వేమూరి సురేష్,కాంగ్రెస్ నాయకులు సుంకరి మల్లికార్జున్,పాయిలి నరసింహారావు, కమిటీ అధ్యక్షులు వేముల అశోక్, ఉపాధ్యక్షుడు ఆలేటి మణికంఠ (గోపి), వేముల శ్రీను వేముల సురేష్ మల్లెల శ్రీను కాంపటి చంద్రశేఖర్ వేముల ఎల్లయ్య, తేలూరు మధు, రాంపంగు వీరబాబు, వేముల నవీన్, వేముల శివకృష్ణ,కత్తి వీరబాబు, మెదరమెట్ల చరణ్, బొడ్డుపల్లి ఎల్లయ్య, బొడ్డుపల్లి సైదులు, మల్లెల నాగరాజు, బొంత నాగరాజు, వేముల మణికంఠ, కుక్కల లోకనాథ్,కనకదుర్గమ్మ దేవి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

కొనరావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 21
జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా బుధవారం రోజున కొనరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా బాధ్యతగా మెలగాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని,విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.ఆధునిక సాంకేతిక వ్యవస్థపై అధికారులు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, ఓటీపీ మోసాలు, డిజిటల్ అరెస్టుల వంటి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో. పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని,డయల్ 112 కు కాల్ రాగానే పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.ఎస్పీ వెంట సిఐ రవికుమార్, ఎస్.ఐ రామ్మోహన్, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ముగియనున్న దేవీ శరన్నవ నవరాత్రి ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించినటువంటి

రామాపురం గ్రామం కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ

చిలుకూరు,అక్టోబర్ 21 మీడియా టుడే
చిలుకూరు మండలంలోని రామాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి గ్రామ ప్రజలంతా కలిసి కులమత బేధాలు లేకుండా కలిసికట్టుగా పూజలు నిర్వహించారు ఈ నవరాత్రి ఉత్సవాలను ఏర్పాటు చేసినటువంటి కమిటీ సభ్యులు గ్రామంలోని అన్ని పార్టీల పెద్దలను మహిళలను ఆహ్వానించి పూజలో పాల్గొనేటట్లు చేసి దేవి ఆశీస్సులు పొందుకునేలాగా ఏర్పాట్లు అందించారు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనమైన ఏర్పాట్లతో తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు చేసి అర్చనలు నిర్వహించారు ప్రతిరోజు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి అమ్మవారి దగ్గరికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి నామస్మరణతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది చివరి రోజు ప్రత్యేక పూజలు హారతులు నిర్వహించి ఉత్సవాలకు ముగింపు ముగింపు పలకబోతున్నారు అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అమ్మవారి తొమ్మిది రోజుల పూజలకు అలంకరించినటువంటి పట్టుచీరలను వేలంపాటలో వేయగా రెండువేల నుండి 22 వేల వరకు వేలం పాట పాడి భక్తులు సొంతం చేసుకున్నారు చివరి చీరను 22 వేలకు వేముల శ్రీను ధర్మపత్ని కవిత సొంతం చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో రామపురం టిడిపి సీనియర్ నాయకులు వేమూరి సురేష్,కాంగ్రెస్ నాయకులు సుంకరి మల్లికార్జున్,పాయిలి నరసింహారావు, కమిటీ అధ్యక్షులు వేముల అశోక్, ఉపాధ్యక్షుడు ఆలేటి మణికంఠ (గోపి), వేముల శ్రీను వేముల సురేష్ మల్లెల శ్రీను కాంపటి చంద్రశేఖర్ వేముల ఎల్లయ్య, తేలూరు మధు, రాంపంగు వీరబాబు, వేముల నవీన్, వేముల శివకృష్ణ,కత్తి వీరబాబు, మెదరమెట్ల చరణ్, బొడ్డుపల్లి ఎల్లయ్య, బొడ్డుపల్లి సైదులు, మల్లెల నాగరాజు, బొంత నాగరాజు, వేముల మణికంఠ, కుక్కల లోకనాథ్,కనకదుర్గమ్మ దేవి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

పాల్గొన్న కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు21/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలోని రిజర్వ్ పోలీస్ కేంద్రంలో తేదీ:21-10-2026బుధవారం రోజు జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఎఎస్,జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా డాక్టర్ పోరెడ్డి రంగయ్య వ్యవహరించారు. తన వాక్ చాతుర్యంతో ప్రతిపౌరుడు దేశం కోసం సేవలు అందించేందుకు ప్రతిఒక్కరు మానసికంగా సిద్ధమయ్యేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.

భిక్షమయ్య గౌడ్ యువసేన ఆధ్వర్యంలో దొంతుల పరుశురాములు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేత

ఆలేరు ఆర్సీ, అక్టోబరు21/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు బహుదూర్ పేటలో గత కొద్ది రోజుల క్రితం దొంతుల పరుశరాములు అకాల మరణం చెందడంతో కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడం వలన ఆ యొక్క కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ యువసేన ఆధ్వర్యంలో 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూడిద బిక్షమయ్య గౌడ్ యువసేన అధ్యక్షులు ఎండి గోరేమియ, మాజీ కౌన్సిలర్ రాయపురం నరసింహులు, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు పట్టణ సెక్రెటరీ జనరల్ కుండే సంపత్,పట్టణ కార్యవర్గ సభ్యులు దొంతుల ఎల్లేష్,వార్డు యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, సీనియర్ నాయకులు దొంతుల రాములు, గొర్రెల కాపరుల సంఘం ఉపాధ్యక్షులు కూళ్ల శ్రీశైలం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏలగల హరికృష్ణ, అరిగె చందు, సంతోష్, మాజీ పాల సంఘం చైర్మన్ దొంతుల సురేష్, ఖమ్మం పెల్లి హరికృష్ణ, దొంతుల సత్తయ్య, ఖమ్మం పెల్లి విష్ణు, పల్లె సందీప్,తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత మాలధారణ స్వాములకు ఘన సన్మానం

పాలడుగు గ్రామంలో భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

ఆలేరు ఆర్సీ,అక్టోబరు21/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామం బుధవారం రోజు గ్రామంలోని శివాలయం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాలలు ధరించిన దుర్గామాత భక్తులకు చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చిందం శ్రీనివాస్ నేత, బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ పాల్గొని నవరాత్రి పర్వదినాల్లో భక్తిశ్రద్ధలతో దుర్గామాత మాలలు ధరించిన స్వాములను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికత, ధర్మాచరణకు ప్రతీకలని, దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. భక్తిభావంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ ధర్మ సంప్రదాయాలను కాపాడుతున్న శివాలయం యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. భక్తులు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అమ్మలాంటి దేవత దొరకదు నాన్నలాంటి హీరో దొరకడు

ఇదే ఇదే వాస్తవం వాస్తవం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు21/మీడియా టుడే:

ప్రతి పౌరుడు ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే...? అమ్మ నన్ను ఎత్తుకున్నప్పుడు నడుము వరకే ఎత్తుకుంటుంది. కానీ నువ్వు ఎత్తుకున్నప్పుడు భుజాల మీదకు ఎత్తుకుంటావు ఎందుకు? అని కొడుకు వాళ్ళ నాన్నని అడిగాడు. దానికి నాన్న ఇలా చెప్పాడు. అమ్మ ఎత్తుకున్నప్పుడు,తను ఎంత దూరం చూడగలదో తన బిడ్డ కూడా అంతే దూరం చూడాలని కోరుకుంటుంది. కానీ నాన్న భుజాల మీదకి ఎందుకు ఎత్తుకుంటాడో తెలుసా? ఎందుకంటే తను కూడా చూడలేనంత దూరాన్ని, తన కొడుకు చూడాలని. చీకటి పడితే సూర్యుడు వెళ్లిపోతాడు. తెల్లవారితే చంద్రుడు వెళ్ళిపోతాడు. సూర్య చంద్రులే ఒక్కరోజు కూడా పర్మినెంట్గా మనతో ఉండరు. కానీ అమ్మా నాన్నలు మాత్రం బ్రతికున్నంత కాలం మన కోసమే బతుకుతారు. మనం తిట్టినా కొట్టినా చీద రించుకున్నా మనం బాగుండాలని కోరుకుంటూనే చచ్చిపోతారు. ఒక్కటి మాత్రం నిజం. మీరు ఎన్ని గుళ్ళు చుట్టు తిరిగినా అమ్మాలాంటి దేవత దొరకదు. మీరు ఎన్ని సినిమాలు చూసినా నాన్న లాంటి హీరో దొరకడు. ఇది వాస్తవం. కాదు కాదు ఇదే వాస్తవం.

పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

మాజీ చైర్‌పర్సన్ కొత్త ఆర్తిక ప్రవీణ్ గౌడ్

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 21,(మీడియా టుడే)

దసరా పండుగను పురస్కరించుకుని కొంగర కలాన్‌లో పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ కొత్త ఆర్తిక ప్రవీణ్ గౌడ్ కార్మికులకు వస్త్రాలు అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో, పారిశుధ్య నిర్వహణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీళ్ల మహేష్ గౌడ్, అనీష్ గౌడ్, విజయ్‌తో పాటు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు

జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున ఘన నివాళి

-జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ -పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయం

పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివి- జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్21(మీడియా టుడే):

పోలీస్ అమరవీరుల త్యాగాలు సమాజానికి ఎల్లప్పుడూస్ఫూర్తి దాయకమని,వారి సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ నితికా పంత్,ఐపీఎస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ పాల్గొన్నారు. పోలీస్ గౌరవ వందనం తీసుకొని, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు" శోక్ శస్త్" నిర్వహించి, మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బందిఅమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన 154 మంది పోలీస్ అమరవీరుల పేర్లను డీఎస్పీ అశోక్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నితికా పంత్,ఐపీఎస్ మాట్లాడుతూ,పోలీసు విధి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, ప్రజల పట్ల బాధ్యత, దేశం పట్ల నిబద్ధతతో కూడిన పవిత్రమైన కర్తవ్యమని అన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్‌స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది వీరమరణానికి గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ రక్షణ,శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలుస్ఫూర్తి దాయకమని,వారి సేవలను సమాజం ఎప్పటికీ మరువదని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలోని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ ప్రాంతాల్లో 1985 సంవత్సరం నుంచి ఇప్పటివరకు 14 మంది పోలీసులు సమాజం కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. అమరవీరుల సేవలను మరోసారిస్మరించుకోవడంతో పాటు,వారి త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పోలీసు సిబ్బంది పండుగలు, సెలవులకు అతీతంగా విధులు నిర్వహిస్తూ, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తారని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ,పోలీస్ శాఖకు,రాష్ట్ర ప్రభుత్వానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని పోలీసు అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచించారు. అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వాటిని త్వరితగతిన

పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఎస్పీ హామీ ఇచ్చారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అక్టోబర్ 22 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ పోటీలుపోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 22 నుంచి జిల్లాలో ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్, వీడియోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ తెలిపారు. అలాగే విద్యార్థులకు, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు, ఫొటోగ్రఫీ, వీడియో రంగంపై ఆసక్తి ఉన్నవారు ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. కార్యక్రమంలో డీఎస్పీలు బి. అశోక్,వాహిదుద్దిన్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాంటెక్ దేగాం కుంభి గ్రామాల్లో ఘనంగా దుర్గామాత నిమజ్జనం

- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు భక్తి పాటలతో మార్మోగిన గ్రామాలు

భైంసా అక్టోబర్ 21 మీడియా టుడే

ముధోల్ మండలంలోని రాంటెక్, దేగాం, కుంభి గ్రామాల్లో బుధవారం దుర్గామాత నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, అమ్మవారికి వీడ్కోలు పలుకుతూ నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు కలిసి దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. నిమజ్జన ఊరేగింపుల్లో డీజేల్లో భక్తి పాటలు, అమ్మవారి పాటలు మార్మోగాయి. ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడుతూ, భక్తి పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ దుర్గామాతకు సాగనంపారు. దేగాం గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి కోలాటం ఆడారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనగా, చిన్నాపెద్దా అనే తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు నియమనిష్ఠలతో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చిన భక్తులకు వివిధ ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. దుర్గామాత నిమజ్జన కార్యక్రమాలు ఆయా గ్రామాల్లో భక్తి, ఉత్సాహం, సంప్రదాయాల మధ్య ప్రశాంతంగా ముగిశాయి. వచ్చే ఏడాది కూడా అమ్మవారి ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేలకొండపల్లిలోఘనంగాదసరావేడుకలు

దేవతామూర్తులభారీఊరేగింపు ఆకట్టుకున్న కోలాట నృత్యాలు

నేలకొండపల్లి అక్టోబర్21 మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారందసరా వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక దేవాలయాలలో కొలువుదీరిన దేవతామూర్తులను పురవీధుల గుండా భారీ ఊరేగింపుగా ప్రదర్శించారు. అనంతరం స్థానిక ఎస్ఎస్పీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు యువత వేసిన కోలాట నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. నేలకొండపల్లి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి విచ్చేసిన బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో పట్టణమంతా పండుగ వాతావరణంతో సందడిగా మారింది. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి తూపురాణి మధుసూదనాచార్యులు ఈవో శ్రీకాంత్ గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ఉపసర్పంచ్ మద్దినేని మహేష్ పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

భూగర్భ జలాలు, విద్యుత్ ఆదాకు దోహదం-టీజీఎస్ పిడీసీఎల్ సీఎండీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్

ఆలేరు ఆర్సీ,అక్టోబరు21/మీడియా టుడే:

రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్ పిడీసీఎల్) సీఎండీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్ సూచించారు. రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా బీబీనగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి, చినరావులపల్లి, బట్టుగూడెం, వలిగొండ మండలంలోని మందాపురం గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆయన వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మునగ, వివిధ రకాల కూరగాయలను సాగు చేయడంతో పాటు సేంద్రియ పద్ధతులను పాటించాలని తెలిపారు. వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమ, మేకల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం పొందాలని సూచించారు. సంప్రదాయ వరి సాగుతో పోలిస్తే వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల ద్వారా తక్కువ వనరులతో మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉందని సీఎండీ వివరించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుతో భూగర్భ జలాల వినియోగం తగ్గడంతో పాటు విద్యుత్‌ను కూడా ఆదా చేయవచ్చన్నారు. నీటి వనరుల పరిరక్షణతో పాటు రైతుల ఆదాయం పెంచేందుకు ఈ విధానం దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్. నరసింహులు, సీఈ (రూరల్ జోన్) యు. బాలస్వామి, యాదాద్రి ఎస్ఈ కె. సురేశ్‌కుమార్, భువనగిరి ఆపరేషన్స్ డీఈ ఎస్. వెంకటేశ్వర్లు,

డీఈ విజయభాస్కర్‌రెడ్డి, ఏడీఈ వి. మచ్చేందర్, ఏఈ డి. మనోహర్‌రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ చైర్మన్ తెలంగాణ (మాస్ కమ్యూనికేషన్స్)మల్లిఖార్జున్‌కు సొంత ఊరు కొరటికల్‌లో ఘన సన్మానం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు21/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కొరటికల్ గ్రామానికి చెందిన మల్లికార్జున్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ నూతన చైర్మన్గా బాధ్యతలు స్వీకరించి తన సొంత ఊరు కొరటికల్ గ్రామానికి వచ్చిన సందర్భంగా వారికి ఘన సన్మానం జరిగింది. గ్రామ సర్పంచ్ కట్టెకోలా సుశీల హనుమంతు గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లికార్జున్ ని శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మల్లికార్జున్ నియామకం మానవ హక్కుల పరిరక్షణ మరియు సామాజిక న్యాయం చేకూర్చడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సామాజిక చైతన్యం పెంచడానికి వారి అనుభవం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. తనకు లభించిన ఈ గౌరవానికి మల్లికార్జున్ ధన్యవాదాలు తెలుపుతూ ఈ అవకాశాన్ని కల్పించిన జాతీయ అధ్యక్షులు మెహతాబ్ రేకి మరియు సగ్గు వేణుమాధవ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట ్,జితేందర్ సింగ్ రాణా స్టేట్ జనరల్ సెక్రెటరీ, డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు తెలంగాణ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,సిహెచ్ రమణారెడ్డి స్టేట్ చైర్మన్ సోషల్ సర్వీసెస్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం ఒక పెద్ద బాధ్యత అని, దీనిని విజయవంతంగా నిర్వహించడానికి అందరి సహకారం అవసరమని అన్నారు. పౌరుల హక్కులను కాపాడటం మరియు సామాజిక అన్యాయాలను అరికట్టడం తన ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు గ్రామ సర్పంచ్ కట్టెకోల సుశీల హనుమంతు గౌడ్, ఉప సర్పంచ్ మామిడి నర్సిరెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ కందటి అనంతరెడ్డి, చేనేత సహకార సంఘం చైర్మన్ శ్రీరాముల భావనాఋషి, పాల ఉత్పత్తిదారుల సంఘం ఎక్స్ చైర్మన్ కందటి దశరథరెడ్డి, శాలివాహన సంఘం రాష్ట్ర నాయకులు నరుకుడు బిందెల అంజయ్య,ఎలిమినేటి మహేష్, చామకూర ఉపేందర్, చుంచు నాగరాజు, కట్టెకోల అబ్బ సాయిలు, కట్టెకోల రవి, జంపాల బుచ్చయ్య, దుబ్బోల్ల యాదయ్య మరియు స్థానికనాయకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలియజేశారు.

పాత్రికేయులకు బీఆర్ఎస్ పార్టీ ఘన సన్మానం

మీడియా టుడే ఎర్రుపాలెం:
దసరా పండుగ సందర్భంగా ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు పాత్రికేయులకు శాలువాలు కప్పి, మిఠాయిలు, నూతన వస్త్రాలను బహూకరించి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వేళ తమను గౌరవించి, నూతన వస్త్రాలను అందజేసి ఘనంగా దుశ్యాలువాలతో సత్కరించిన బీఆర్ఎస్ నాయకులకు పాత్రికేయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు శ్రీపాలశెట్టి తిరుపతిరావు, బొర్ర నరసింహారావు, గద్దల శ్రీనివాసరావు,మునగలూరి మురళీధర్,యరమల వెంకట నర్సిరెడ్డి, వెంకయ్య, సింహాద్రి వెంకటేశ్వరరావు, షేక్ నాగుల్ మీరా,వెంకటేశ్వరావు, వెంకట్ పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం

మంథని అక్టోబర్ 21 (మీడియా టుడే)
ప్రజల ధన ,మాన ప్రాణాల రక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని మంథని ఎస్సై ఎన్ .సందీప్ కుమార్ అన్నారు . బుధవారం పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా మంథని పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందు ఉన్న అమరవీరుల స్తూపం వద్ద అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. అమరులైన పోలీస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొని వేదిక వద్ద పోలీస్ స్మారక దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసే బ్యానర్ను ప్రదర్శించారు. అనంతరం అమరవీరుల ఆదర్శాలను పాటిస్తూ ధైర్యంతో, నిజాయితీతో ప్రజాసేవలో విధులు నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఖేడ్‌లో ఘనంగా దసరా వేడుకలు

శమీ, జమ్మి వృక్షాలకు ప్రత్యేక పూజలు ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, గిరిజన తండాల్లో మంగళవారం దసరా వేడుకలను ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామాల్లో పండుగ సందడి నెలకొంది. సాయంత్రం గ్రామస్తులు బాజాభజంత్రీల నడుమ ఊరేగింపుగా గ్రామ శివార్లలోని జమ్మి చెట్ల వద్దకు చేరుకుని శమీ, జమ్మి వృక్షాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నారాయణఖేడ్ పట్టణంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్ తమ నివాసాల నుంచి బాజాభజంత్రీల నడుమ పట్టణ ప్రజలతో కలిసి తహసీల్దార్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన శమీ, జమ్మి వృక్షాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఖేడ్ జంట గ్రామమైన మంగల్‌పేట శివారులో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జమ్మి చెట్లకు పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమం ప్రజలను అలరించింది. గాయకులు ఆలపించిన భక్తిగీతాలు, బతుకమ్మ, దాండియా, తీన్మార్ పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు, యువతులు బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు వేడుకల్లో పాల్గొని దసరా పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

పట్టణంలో పండగ పూట తాగునీటికి కటకట

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 21):

అచ్చంపేట మున్సిపాలిటీ మూడవ వార్డు పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసిస్తున్న 150 కుటుంబాల ప్రజలు కాలనీవాసులు రెండు బోర్ మోటార్లు ఏర్పాటు చేశారు. అధికారులు బోర్లలో నీరు ఎండిపోవడంతో మిషన్ భగీరథ వాటర్ ఐదు రోజులకు ఒకసారి వస్తుండగా కాలనీవాసులు మంచినీటి సౌకర్యం లేక ఎన్నో అవస్థలు ఇబ్బందులు పడుతున్నారు పండగపూట మహిళలు నీరు లేక నానా ఇబ్బందులు పడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలలో త్రాగునీటి సౌకర్యం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

బ్రాహ్మణపల్లి లో 1,51 లక్షలు పలికిన అమ్మవారి ముక్కుపుడక

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 21):
అచ్చంపేట మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో దుర్గామాత ముక్కుపుడక వేలం పాటలో 1,51000 రూపాయలకు తోళ్ళ రేణమ్మ బాలయ్య దంపతులు దక్కించుకున్నారు. వరుసగా మూడు సంవత్సరాల నుంచి ముక్కుపుడక ను వేలం పాటలో దక్కించుకోవడం జరుగుతుందని రాణమ్మ బాలయ్య దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలతో కప్పి సన్మానించారు

నార్లాపూర్ నుంచి నెల్లూరు రిజర్వాయర్ కు నీటిని విడుదల చేసిన మంత్రి జూపల్లి.

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 21):
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ తాలూకా నార్లాపూర్ నుంచి ఏల్లూరు రిజర్వాయర్లోకి నీటిని మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనంగా లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులపై బిఆర్ఎస్ నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తిగా కాకుండా నీటిన ఎలా విడుదల చేస్తారని మంత్రి ప్రశ్నించారు. టిఆర్ఎస్ నాయకులకు ఇంకిత జ్ఞానం లేదని మంత్రి విమర్శించారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టులపై నిర్లక్ష్యం చేశారని, సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా వదిలేసిన ఘనత బిఆర్ఎస్ నేతలదే అని, ఇప్పుడు నీటిని విడుదల చేయాలని కోరడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. నార్లాపూర్ నుంచి నెల్లూరు రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి ఏల్లూరు రిజర్వాయర్ నుంచి 1000 క్యూసెక్కుల నీటి ద్వారా మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్కర్నూల్, కొల్లాపూర్,వనపర్తి నియోజకవర్గం లో అదనంగా లక్ష ఎకరాలకు సాగునీటి సదుపాయం కలుగుతుందని అన్నారు. సాగునీటితో పాటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. వరకు కాలువల తవ్వకం, బ్రిడ్జిల నిర్మాణం సహా పనులు కొనసాగుతున్నాయని, అవి పూర్తి కాకుండా నీటిని విడుదల చేస్తే ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. గతంలో అసంపూర్తిగా వదిలేసిన పనులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోకుండా బీఆర్ఎస్ నేతలు విమర్శించడం సరికాదన్నారు. నార్లాపూర్ నుంచి ఏదుల వరకు కాలువల పనులు ఇంకా పూర్తి కావాల్సి ఉందని మంత్రి స్పష్టం చేశారు. మార్గమధ్యంలో మూడు చోట్ల తవ్వకాలు చేపట్టాల్సి ఉండటంతో బ్రిడ్జిల నిర్మాణం కూడా కొనసాగుతుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో రాతి నేలా ఉండడంతో తవ్వకాలకు సమయం పడుతుందని వివరించారు. ఈ పనులు పూర్తికాకుండా నీటిని విడుదల చేస్తే మధ్యలోనే నిలిచిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కాలువల నిర్మాణం పూర్తిచేసి నీటిని సజావుగా ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్ నుంచి ఏదుల వరకు చేపట్టాల్సిన పనులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే ప్రస్తుత పరిస్థితి ఎదురయ్యేది కాదని జూపల్లి అన్నారు. మూడో ప్యాకేజీలో పనులు అసంపూర్తిగా వదిలేయడం వల్లే ప్రస్తుతం వాటిని పూర్తి చేయాల్సి వస్తుందని చెప్పారు. గతంలో నిలిచిపోయిన పనులను ప్రస్తుతం ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని కాలువల తవ్వకం బ్రిడ్జిల నిర్మాణం కొనసాగుతున్నాయని, ఈ పనులు పూర్తి అయ్యేంతవరకు మరో మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు. మాజీమంత్రి నిరంజన్ రెడ్డి, కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు ప్రాజెక్టులకు క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోకుండా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని మంత్రి అన్నారు. నీటిని విడుదల చేయాలని కోరడం సులువేనని అయితే ఆ నీరు కాలువల ద్వారా ఎక్కడికి చేరుతుందో కూడా ఆలోచించాలని హితవు పలికారు. నిర్మాణ పనులు పూర్తికాకుండా నీటిని విడుదల చేసే ఆశించిన ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారుఎ ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించి వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని సూచించారు. గాలి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.పూర్తిగా పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

విదేశీ శక్తుల కుట్రలో నుండి భారతదేశాన్ని కాపాడుదాం

వారికి సహకరిస్తున్న జెన్ జీ పోరాటాలను తిప్పికొడదాం"

గాయత్రి మాత ఉపాసకులు నాగ సాధువు శ్రీమాన్ దామెరుప్పల మధుస్వామి

భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే అక్టోబర్ 21:
విదేశీ శక్తుల కుట్రలనుండి భారత దేశాన్ని కాపాడుకుందాం వారికి సహకరిస్తున్న జెన్ జీ పోరాటాలను తిప్పి కొడుదాం మని నాగ సాధువులతో చర్చలోపాల్గొన్న శ్రీమాన్ దామెరుప్పుల మధుస్వామి భారత దేశం సమగ్ర ప్రగతి పథంలో పయనిస్తున్నదనిసాంకేతికంగా ఆధ్యాత్మికంగా అభివృద్ది చెందుతూ ప్రపంచానికి తలమానికంగాసగర్వంగా ముందుకు పోతున్న సంగతి అందరికీ తెలిసిందే భారత దేశ కీర్తి ప్రతిష్టలు నలుదిశలా వ్యాపిస్తూ ట్రంప్ కు మరికొన్ని దేశాలకు కొరకరాని కొయ్యగా మారడంతో దాన్ని ఎదుర్కోలేని విదేశీ శక్తులు భారత దేశాన్ని అస్థిర పర్చడానికి కొంత మంది అధికారం కోసంఎదురు చూస్తున్న స్వార్థ పరులను దురాశ పరులను లొంగ దీసుకొని రక రకాల వ్యామోహాలను ప్రేరేపిస్తూ జెన్ జీ బొద్దింకలు ఓట్ చోరీ అంటూ పోరాటం చేస్తున్న విదేశీ బానిసలుభారత దేశంలోని కొన్ని విదేశీ యూనివర్సిటీల మేధావులు రక రకాలుగా విష ప్రచారం చేయడం బాధాకరం భారత దేశంలో ని ప్రజల క్షేమశీ కోసం హిమాలయాలలో ఆ మహా దేవున్ని నిరంతరం ప్రార్థిస్తూ భారత దేశ ప్రజలు సమగ్ర శాస్త్ర సాంకేతిక రంగాలలో సమగ్ర ప్రగతి సాధించి ప్రపంచ దేశాలకు తల మానికంగా మారాలని ఈ దేశం కీర్తి ప్రతిష్టలు నలు దిశల వ్యాపించి అఖండ దైవిక భారత్ గా చూడాలని నాగసాధువులు ఆ మహాదేవుడు ఆశీస్సులు భారత ప్రజలపై పాలకుల పై సంపూర్ణ సహకారం అనుగ్రహం కలిగే విధంగా అఘోర తపస్సు చేయాలనివిదేశీ శక్తులకు సహకరిస్తున్న ఇటలీ రక్త కణాలను నాశనం చేయడానికి భారతీయులు కృషి చేయాలని గాయత్రి మాత ఉపాసకులు నాగ సాధువు శ్రీమాన్ దామెరుప్పుల మధు స్వామి సత్పురులైన నాగ సాధువులను కోరారు.

చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి

- ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: ఎమ్మెల్యే కవ్వంపల్లి

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 21 :
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి నిలుస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని రాంలీలా మైదానంలో రాంలీలా కమిటీ చైర్మన్ కుంట రాజేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ దహన కార్యక్రమానికి ఆయన టీఎన్జీఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేందుకు ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, శ్రేయస్సును నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి, అంకిత్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఎండి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ ఎంపీపీ పొన్నాల భూలక్ష్మి, ఉపసర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి,సంపత్ రెడ్డి, గసికంటి లక్ష్మారెడ్డి, బుదారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, కొండలరావు, పోలు రాము, రమేష్, అయితం వెంకన్న,వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు, రాంలీలా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దుద్దెనపల్లి గ్రామంలో 50 ఏళ్ల నాటి వసతి గృహంలో గ్రామపంచాయతీ కార్యాలయం

శిథిలావస్థలో భవనం భయాందోళనలో గ్రామ ప్రజలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 21
సైదాపూర్ మండల కేంద్రంలోనిదుద్దెనపల్లి గ్రామంలోసుమారు 50 ఏళ్ల చరిత్ర కలిగిన పాత ప్రభుత్వ ఎస్సీ హాస్టల్ భవనంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్వహిస్తుండటంపై దుద్దెనపల్లి గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సైదాపూర్ మండలంలోని లింగాల దుద్దెనపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణంలో ఉండటంతో తాత్కాలికంగా పాత ఎస్సీ హాస్టల్ భవనంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సుమారు ఐదు దశాబ్దాల నాటి భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని, పైకప్పు బీటలు వారడంతో పాటు ఎప్పుడు ఏ భాగం కూలుతుందోనన్న భయం నెలకొన్నదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు వివిధ పనుల నిమిత్తం గ్రామపంచాయతీ కార్యాలయానికి రావాల్సి ఉండటంతో భవనం పరిస్థితిని చూసి భయాందోళనకు గురవుతున్నామని వారు చెబుతున్నారు. ఇలాంటి పురాతన, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్వహించడం ఎంతవరకు సమంజసమని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రజలకు, సిబ్బందికి ఇబ్బందులు లేకుండా సురక్షితమైన మరో భవనాన్ని అద్దెకు తీసుకుని కార్యాలయాన్ని నిర్వహిస్తే బాగుండేదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. శిథిలావస్థలో ఉన్న ఎస్సీ హాస్టల్ భవనంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్వహించడంపై స్థానిక సర్పంచ్, సంబంధిత అధికారుల తీరుపై గ్రామస్థులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవనం పరిస్థితిని పరిశీలించి, ప్రజలు మరియు సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకుని సురక్షితమైన భవనంలోకి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మార్చాలని దుద్దెనపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా భక్త మార్కండేయ శివాలయంలో శుభాకాంక్షలు శమి పూజ కార్యక్రమం

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 21):



అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విజయదశమి పురస్కరించుకుని శమీ పూజను ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు దాసు నాగరాజు ఆధ్వర్యంలో పూజలు చేశారు. మహిళ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మలు ఆడారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు దాసు నాగరాజు, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్ మహిళా సంఘం అధ్యక్షులు పులిజాల కళ్యాణి, చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు, చిలువేరు శ్రావణి, కోట ప్రశాంతి, పులిజాల అంజని కుమార్, గంజి జగదీశ్వర్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరమ్మఇళ్లలబ్ధిదారులఎంపికలోజరిగేలోపాలనునిరసిస్తూ నేడుకలెక్టరేట్ఎదుటజరిగే ధర్నాను జయప్రదం చేయండి

నేలకొండపల్లిమండలబి.ఆర్.ఎఫ్ పార్టీఅధ్యక్షుడు ఉన్నం

నేలకొండపల్లి అక్టోబర్ 21 మీడియా టుడే ప్రతినిధి
ఇందిరమ్మ ఇళ్లలబ్ధిదారుల ఎంపికలో జరుగుతున్న లోపాలు,అవకతవకలను నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నేడుఖమ్మం కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల బి ఆర్ ఎస్.పార్టీఅధ్యక్షుడు ఉన్నంబ్రహ్మయ్య. పిలుపునిచ్చారు.పాలేరుమాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి పిలుపు మేరకు గురువారంఉదయం 10:00గంటలకు ఖమ్మం పట్టణంలోనికొత్త కలెక్టరేట్ ధర్నాచౌక్, వద్దకు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే కుంభంను కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 21

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన విజయదశమికి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి కార్యదర్శి వనగంటి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, వలిగొండ సింగిల్ విండో డైరెక్టర్ వనగంటి జహాంగీర్, రెడ్ల రేపాక గ్రామ సర్పంచ్ దేశబోయిన బాలస్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాద శంకర్ గౌడ్, బద్దం పవన్ కుమార్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సై ఎ. శ్రీకాంత్ రెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 21

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామ సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి లు బుధవారం రోజు వలిగొండ ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిటిసి వనగంటి రమేష్, వలిగొండ సింగిల్ విండో డైరెక్టర్ వనగంటి జాహాంగీర్ లు ఎస్సై ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు

-రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి రైతులు లాభాలు పొందాలి: సీఎం రేవంత్ రెడ్డి.

-యువత ఉన్నత రంగాల్లో రాణించాలి: ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

మహబూబ్ నగర్, అక్టోబర్21(మీడియా టుడే):-

జడ్చర్లలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి. ఆధ్వర్యంలో నిర్వహించిన విజయదశమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావడంతో జడ్చర్లలో పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రైతులు వ్యవసాయంలో లాభాలు సాధించాలని, పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అన్ని వర్గాల ప్రజలు తమ తమ రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే స్థాయిలో మన రైతన్నలు ఎదగడం గర్వకారణమని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత రంగాల్లో రాణించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్య శిక్షణ పొందుతూ భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా యువత తమ భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి, మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా అలయ్ బలయ్ వేడుకలు

రాజకీయ విభేదాలు పక్కనపెట్టి.. ఐకమత్యంతో దసరా సంబరాలు

నారాయణఖేడ్, అక్టోబర్ 21:

దసరా పండుగను పురస్కరించుకుని నారాయణఖేడ్ పట్టణంలో బుధవారం అలయ్ బలయ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఒకచోట చేరి పరస్పరం దసరా శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహారెడ్డి భూపాల్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుర్రపు మచ్చేందర్, తెలంగాణ రక్షణ సేన ఇన్‌చార్జి బాపు మల్శెట్టి పాల్గొన్నారు. జహీరాబాద్ పార్లమెంట్, నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాజాభజంత్రీలతో భారీగా తరలిరావడంతో పట్టణం సందడిగా మారింది. కాంగ్రెస్ నాయకులు ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డితో పాటు మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కార్, టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్, రాకేష్ షెట్కార్, సాగర్ షెట్కార్, సుధాకర్‌రెడ్డిలను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గుర్రపు మచ్చేందర్‌లను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అలయ్ బలయ్ వేడుకలు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య స్నేహభావాన్ని, ఐకమత్యాన్ని చాటిచెప్పాయి. పండుగ సందర్భంగా నాయకులు, అభిమానులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకోవడంతో నారాయణఖేడ్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

గూడెం గ్రామం శివాలయ ప్రాంగణంలో ఘనంగా జమ్మి పూజలు!

దసరా పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలునిర్వహించిన దేవాదాయ కమిటీ సభ్యులు

గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డిఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు

చిన్నంబావి , మీడియా టుడే: అక్టోబర్ 21

దసరా పండుగను పురస్కరించుకుని గూడెం గ్రామంలో జమ్మి పూజలను భక్తిశ్రద్ధలతో,ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలునిర్వహించి, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని భక్తులు ప్రార్థించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. దేవాదాయ కమిటీ అధ్యక్షుడు మేకల హుస్సేన్ యాదవ్, ఉపాధ్యక్షుడు గొంది పర్ల శివ యాదవ్,తూముకుంట కుర్మయ్యతో పాటు గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జమ్మి పూజాకార్యక్రమాలనుఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా జమ్మి ఆకుల ప్రాముఖ్యతను, దసరా పండుగలో వాటికి ఉన్న విశిష్టతను గుర్తుచేసుకుంటూ సంప్రదాయాలను కొనసాగించారు. దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకులను పరస్పరం అందించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకోవడం మన సంస్కృతిలో ప్రత్యేకమైన ఆచారమని పెద్దలు పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమిని జరుపుకుంటూ, గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామంలో పండుగ సంప్రదాయాలను కాపాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగానిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జమ్మి పూజలతో గూడెం గ్రామంలో దసరా పండుగ సందడి నెలకొంది.

సద్దుల బతుకమ్మ, విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహణ

సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గాన్ని సన్మానించిన గ్రామ పెద్దలు

ఖానాపూర్ మండలం అక్టోబరు 21,మీడియా టుడే ,

వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామపంచాయతీ పరిధిలో సద్దుల బతుకమ్మ, విజయదశమి వేడుకలను గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పండుగలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు గ్రామంలో ఐక్యత, సంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేసిన సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులను గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు. గ్రామంలో పండుగలను ఐకమత్యంతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎల్జీ శ్రీనివాస్ గౌడ్, ఇరుకు ప్రభాకర్‌రావు, గోవింద రవి, వార్డు సభ్యులు ఈసం నరసయ్య, కూస మునిందర్, వట్టం సతీష్, జాడి వెంకటేష్, గట్టి రవి, జీనుకల సంపత్, దుస్సపైడి బయ్య, భాస్కర్, బూడిద వెంకన్నతో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సతీష్ అరోరా

కూకట్‌పల్లి, అక్టోబర్ 21(మీడియా టుడే ప్రతినిధి)



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని కోహెడ పోలీస్ స్టేషన్లో ఆరుగురుపై కేసు నమోదు

గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, ప్రజాప్రతినిధుల చిత్రపటాల దహనం: 6 గురిపై కొహెడలో కేసు నమోదు

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని కోహెడ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ధర్మసాగర్‌పల్లి గ్రామంలో అక్రమంగా గుమికూడి, వర్గ వైషమ్యాలు రెచ్చగొట్టేలా వ్యవహరించిన కొందరు వ్యక్తులపై చట్టరీత్యా కేసు నమోదు చేసినట్లు హుస్నాబాద్ ఏసీపీ సదానందం గారు తెలిపారు. సంఘటన వివరాలు:ధర్మసాగర్‌పల్లి గ్రామ సర్పంచ్ శ్రీ కరివేద చంద్రారెడ్డి గారు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం... తేదీ 20.10.2026 రాత్రి దసరా పండుగ వేడుకల సందర్భంగా ధర్మసాగర్‌పల్లి గ్రామంలోని హనుమాన్ గుడి వద్ద ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా కొందరు యువకులు అక్రమంగా గుమికూడారు. గ్రామంలో వర్గ వైషమ్యాలు రెచ్చగొట్టేలా, ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మరియు పల్లె వాతావరణంలో అశాంతిని సృష్టించే ఉద్దేశ్యంతో, గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు మరియు గౌరవ రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖామాత్యులు, హుస్నాబాద్ ఎమ్మెల్యే శ్రీ పొన్నం ప్రభాకర్ గారి ఫోటోలతో కూడిన ఫ్లెక్సీని రావణాసురుని రూపంలో తయారు చేయించారు. సదరు ఫ్లెక్సీని కోహెడలోని 'మణికంఠ ఫ్లెక్సీ ప్రింటర్' షాపు నిర్వాహకుడు ఎమ్ డి ఆరిఫ్ సాయంతో తయారు చేయించి, దాన్ని కట్టెలకు కట్టి, గడ్డి పెట్టి నిప్పు అంటించి దహనం చేశారు. అంతేకాకుండా, ఈ దృశ్యాలను వీడియో తీసి సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసి, ప్రజల మధ్య పగలు పెంచే విధంగా, గొడవలు సృష్టించేలా ప్రచారం చేశారు. కేసు నమోదు మరియు దర్యాప్తు:ఈ సంఘటనకు పాల్పడిన క్రింది నిందితులపై మరియు వారికి సహకరించిన వారిపై కోహెడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది అని హుస్నాబాద్ ఏసిపి సదానందం తెలియజేశారు. నిందితుల వివరాలు: పోతరవేణి రాకేష్, తండ్రి: మొండయ్య లోనే హరీష్, తండ్రి: మల్లేషం మొతుకురు శ్రీకాంత్, తండ్రి: కొమురయ్య గొండ అజయ్ కుమార్ ఏ అభి, తండ్రి: సంజీవ్ బండ అభిషేక్, తండ్రి: మల్లేష్ (అందరూ ధర్మసాగర్‌పల్లి నివాసితులు) ఎమ్ డి.ఆరిఫ్ (మణికంఠ ఫ్లెక్సీ ప్రింటర్స్, కోహెడ) చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, రాజకీయ ఉద్రిక్తతలు లేదా వర్గ వైషమ్యాలు రెచ్చగొట్టేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినా, అశాంతికి గురిచేసినా సహించేది లేదని, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీపీ సదానందం గారు హెచ్చరించారు.

కోట గుళ్ళలో సంగారెడ్డి డిఎంహెచ్ ఓ లలితా దేవి కుటుంబ సభ్యుల పూజలు

భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే అక్టోబర్ 21

గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో మంగళవారం సంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ లలితా దేవి రాజేశ్వరప్రసాద్ దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు జగిత్యాల వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కోదూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు హైదరాబాద్ శ్రీ నందకా ఆస్పత్రి నిర్వహకులు డాక్టర్ కోదూరు ప్రవీణ్ కుమార్ దీపా రేఖ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ల దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆలయ, గోశాల నిర్వహణకు సహకరిస్తున్న డాక్టర్ దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కుందూరు దేవేందర్ రెడ్డి.

సూర్యాపేట ను కరువు జిల్లాగా ప్రకటించాలి.

సూర్యాపేట, అక్టోబర్ 21. మీడియా టుడే:

ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ను తొలిసారిగా బరిలో నిలుపుతున్నామని పట్టబద్రులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూర్యాపేట జిల్లా తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా అధ్యక్షులు కుందూరు దేవేందర్ రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని ఎస్వికే గ్రాండ్ హోటల్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కవిత ఆదేశాల మేరకు పాంచ జన్య అంశాలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కరువు జిల్లాగా సూర్యాపేట ను ప్రకటించి ఎండిపోయిన పంటలకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం అందించి, విద్యుత్ కోతలను నివారించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ ఉచిత విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ను ఇస్తుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ తరపున అభ్యర్థులను నిలబెట్టి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణులు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఉమారాణి, కోదాడ నియోజకవర్గ ఇంచార్జీ సంజయ్ నాయక్, జిల్లా నాయకులు దండ శేఖర్ రెడ్డి, కారింగుల శ్రీనివాస్ గౌడ్, సుంకర లింగారెడ్డి, సైదిరెడ్డి, నాగమణి, ఉప్పలాచారి, ధరావత్ కృష్ణ నాయక్, యూత్ విభాగం జిల్లా అధ్యక్షులు సాయి చందు గౌడ్, యల్లేశ్వరరావు, ఉపేందర్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట దసరా ఉత్సవాల్లో పర్స్ చోరీ

పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

నర్సంపేట మీడియా టుడే అక్టోబర్ 21



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నిర్వహించిన దసరా ఉత్సవాల సందర్భంగా ఓ వ్యక్తి పర్సు చోరీకి గురైనట్లు ఫిర్యాదు అందింది. పండుగ వేడుకలను వీక్షించేందుకు వెళ్లిన సమయంలో భక్తుల రద్దీని ఆసరాగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు తన పర్సును చోరీ చేసినట్లు బాధితుడు పేర్కొన్నాడు. నర్సంపేట పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన సిద్ధ విజయ్, చంద్రమౌళి కుమారుడు, దసరా ఉత్సవాలకు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలిపాడు. తన పర్సులో ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఏటీఎం కార్డులతో పాటు కొంత నగదు ఉన్నట్లు వెల్లడించాడు. పర్సు కనిపించకపోవడాన్ని గుర్తించిన వెంటనే బాధితుడు నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై పోలీసులు విచారణ చేపట్టి, ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. పండుగలు, జాతరలు, ఇతర బహిరంగ కార్యక్రమాల్లో భారీగా ప్రజలు తరలివచ్చే సమయంలో తమ పర్సులు, మొబైల్ ఫోన్లు, నగదు, విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తున్నారు.

దేశరక్షణలో అమరులైన వీరులకు శతకోటి వందనాలు

మీత్యాగం మరువలేనిది మీసేవ మరుపురానిది

వీరపోలీస్ అమరులకు ఘన నివాళులర్పించినపాత్రికేయులు

వికారాబాద్ మీడియా టుడే అక్టోబర్ 21 :

పోలీస్.. సలాం అంటూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లోని అమరవీరుల స్థూపం వద్ద అమరులైన పోలీసులకు జిల్లా పాతికేయులు ప్రశాంత్ కుమార్ (నగర నిజం) బి.రాజు (ఏబి న్యూస్) , ఎం.కృష్ణ (99 టివి)లు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ప్రజల ధన. మాన, ప్రాణాల రక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తూ, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పాత్రికేయులు అన్నారు. 1959 అక్టోబర్ 21న లడక్ లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద జరిగిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన భారత పోలీస్ సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని, దేశ రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని అన్నారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా, ప్రశాంతంగా జీవించగలుగుతున్నామని వారు గుర్తు చేశారు. తెలంగాణ ప్రాంతంలో గతంలో నక్సలిజం ప్రభావం తీవ్రంగా ఉన్న సమయంలో ఎంతోమంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. జిల్లాకు చెందిన కొంతమంది పోలీస్ అమరవీరులు ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేశారని వారు తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అనేక సవాళ్లను ఎదుర్కుంటూ నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని పాత్రికేయులు గుర్తు చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల ధైర్యం, కర్తవ్యనిష్ఠ, అంకిత భావం ప్రతి ఒక్కరికి ఆదర్శమని వారు పేర్కొన్నారు. నేరాల నియంత్రణ మహిళలు, బాలల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని వారన్నారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని యువత దేశభక్తి క్రమశిక్షణ సేవా భావాన్ని అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు.

విదేశాల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ సంస్కృతికి విశ్వవ్యాప్త గుర్తింపు

విదేశాల్లో తెలుగు మహిళల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 21

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు విదేశాల్లోనూ ఘనంగా నిర్వహించుకుంటున్నారు. మన తెలుగు మహిళలు శిల్ప, సంధ్య, హరిప్రియ, స్రవంతి మరియు లలిత ఆంధ్ర మరియు తెలంగాణ ఆడపడుచులు, ప్రవాస భారతీయులు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి, ఆటపాటలతో వేడుకలను వైభవంగా జరుపుకుంటున్నారు .తెలంగాణ మట్టివాసనను, పల్లె సంస్కృతిని, ప్రకృతి ఆరాధన గొప్పతనాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ విదేశీ గడ్డపై కూడా తెలుగు ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. సంప్రదాయ బతుకమ్మ పాటలు, కోలాటాలు, మహిళల సామూహిక నృత్యాలతో వేడుకల ప్రాంగణాలు సందడిగా మారుతున్నాయి. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ తమ సంస్కృతి, సంప్రదాయాలను మరచిపోకుండా భావితరాలకు వాటి విశిష్టతను పరిచయం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొంటున్నారు. చిన్నారులకు బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించి, తెలంగాణ వారసత్వాన్ని కొనసాగించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదు... తెలంగాణ ఆత్మగౌరవానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీక. తెలంగాణ నుంచి ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ఈ పూల పండుగ తెలుగు ప్రజల గుండెల్లో సంప్రదాయాల సౌరభాన్ని నింపుతూ ఘనంగా కొనసాగుతోంది.

మాజీ సర్పంచ్ తల్లి మొదటి వర్ధంతిలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

భూపాలపల్లి / గణపురం మీడియా టుడే అక్టోబర్ 21

గణపురం మండలం చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదనరావు గారి తల్లి యొక్క సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొన బి ఆర్ఎస్ నాయకులు గణపురం మండలం మాజీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి మాజీ భూపాలపల్లివ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింగారావు గణపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి రవీందర్ రవీందర్గాజర్ల చింటూ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గ మాత పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే : కుంభం

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 21

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్నేహ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత మందిరాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం శరన్నవరాత్రోత్సవాలలో పూజలు అందుకున్న దుర్గామాత మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని దుర్గామాత దీవెనలు గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని దుర్గామాత అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి సత్తిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు స్నేహ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయం

-శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

-మారుతున్న నేరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో పోలీసింగ్

విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులకు సన్మానం

-పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్మృతి పరేడ్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్.

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :
పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు భరోసా, రక్షణ కల్పించడంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు.బుధవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్మృతి పరేడ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్స్‌లోని పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్, పోలీస్ కమీషనర్, పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పుష్పాంజలి ఘటించి అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరులను స్మరించుకుని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.జిల్లాకలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం లడక్ సరిహద్దు ప్రాంతంలో ప్రాణ త్యాగం చేసిన వీరుల స్ఫూర్తిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ జెండా కేవలం ఒక వస్త్రం కాదని, అది పోలీస్ శాఖ నిత్యం ప్రదర్శించే నిబద్ధత, త్యాగం, గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న క్రమంలో ప్రగతికి తోడుగా ప్రజలకు భరోసా, రక్షణ కల్పిస్తూ శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. విధి నిర్వహణలో పోలీసులకు అండగా నిలుస్తున్న కుటుంబ సభ్యుల త్యాగాలను కూడా ఈ సందర్భంగా స్మరించుకోవాలని తెలిపారు.మారుతున్న నేరాలకు అనుగుణంగా ఆధునిక పోలీసింగ్ :ప్రస్తుతం నేరాల స్వరూపం వేగంగా మారుతోందని, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు సహా కొత్త తరహా నేరాలు వెలుగు లోకి వస్తున్న నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా అరికట్టేందుకు పోలీసింగ్ విధానాలను ఆధునీకరిస్తూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్‌లోవినియోగించడంలో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ముందంజలో ఉందని పేర్కొన్నారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధనలో పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం రెండు ముఖ్యమైన విభాగాలని, పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు.అమరవీరుల త్యాగాలు దేశానికి స్ఫూర్తి:పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ--1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలో చైనా సైనికులతో పోరాడుతూ దేశ సరిహద్దులను కాపాడే క్రమంలో 10 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రాణత్యాగం చేశారని తెలిపారు. చివరి శ్వాస వరకు దేశ రక్షణ కోసం పోరాడిన వారి త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది త్యాగాలను ఈ సందర్భంగా స్మరించు కుంటున్నామని తెలిపారు. శాంతిభద్రతలను కాపాడటం, ప్రజలకు రక్షణ కల్పించడం, నేరాలను నియంత్రించడం వంటి బాధ్యతలను పోలీసులు నిరంతరం నిర్వర్తిస్తున్నారని అన్నారు.ఒకప్పుడు తెలంగాణలో నక్సలిజం,

తీవ్రవాద సమస్యలు తీవ్రంగా ఉండేవని, పోలీసుల నిరంతర కృషి, త్యాగాల ఫలితంగా ప్రస్తుతం రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లు శాలువాలతో సత్కరించి గౌరవించారు.ఈ సందర్భంగా నలుగురు పోలీసు సిబ్బంది తమ ఇంటి స్థలాలకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, వారికి ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించడంతో పాటు సంబంధిత ఉత్తర్వులు కూడా జారీ చేసినట్లు తెలిపారు. కేటాయించిన స్థలాలను స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏ ఆర్ డిసిపిలు కుమారస్వామి, విజయబాబు, ఏ ఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఏసీపీలు రమణమూర్తి, మహేష్, సాంబరాజు, నర్సింహారావు సిఐలు, ఆర్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పరపల్లిలో దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫర్, అక్టోబర్ 21
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో దసరా పండుగ సందర్భంగా దళితులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని గ్రామ దళితులు డిమాండ్ చేశారు.గ్రామ ఆచారంలో భాగంగా దసరా రోజు డప్పులు వాయిస్తూ చింతకింది అశోక్ అనే పెద్దమనిషిని తీసుకురావడానికి వెళ్తున్న బొమ్మెర కొమ్మాలు,నవీంద్ల మల్లయ్య, ఎల్లెంద మల్లయ్యలు, పులి సాంబయ్యలపై అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ దాడి చేశారని బాధితులు ఆరోపించారు. కిందపడేసి కాళ్లతో తన్నారని పేర్కొన్నారు.గ్రామంలో గతంలోనూ దళితులపై దాడులు,బెదిరింపులు జరిగినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చట్టప్రకారం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని కోరారు. దళితులకు రక్షణ కల్పించి,బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర కొమ్మాలు, నవీంద్ల మల్లయ్య, ఎల్లెంద మల్లయ్య, పులి సారయ్య, చిలపాక రవి, బొమ్మెర నరేందర్, పెద్ద యాకయ్య, వీరేశం,స్వామి, రాజు, ప్రవీణ్, బన్నీ, పవన్, సుమన్,వేణు, మధుకర్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

యువత భవిష్యత్తుకు విద్యే బాట!

పోటీ పరీక్షల అభ్యర్థులకు 50 కిట్ల పుస్తకాల పంపిణీ

గరిడేపల్లి : అక్టోబర్ 21: మీడియా టుడే:

గ్రామీణ యువతలో విద్యా చైతన్యం పెంపొందించి, పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా ప్రోత్సహించాలనే లక్ష్యంతో ది మిషన్ ఫౌండేషన్ ఫౌండర్ ఏడుకొండలు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మలచెరువు గ్రామంలో జరిగిన అభినందనీయ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ డీఎస్పీ రవి, ఎక్సైజ్ సీఐ, ది మిషన్ ఫౌండర్ ఏడుకొండలు, గరిడేపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పాల్గొని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా తెలుగు, ఇంగ్లీష్ మీడియాలకు చెందిన 50 కిట్ల పుస్తకాలను అందజేశారు. అనంతరం ఈ సమావేశానికి హాజరైన ముఖ్య అతిథులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఫౌండేషన్ అందించిన పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సరైన ప్రణాళికతో చదువుతూ, క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. ఉద్యోగ సాధనకు నిరంతర కృషి, పట్టుదల, జ్ఞానాన్ని పెంపొందించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. వ్యక్తి జీవితాన్ని మార్చడమే కాకుండా, సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తి విద్యకు మాత్రమే ఉందన్నారు. కేవలం డిగ్రీలు సంపాదించడమే లక్ష్యంగా కాకుండా, జ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అవసరమైన పుస్తకాలను అందించడం ద్వారా వారి ఉద్యోగ సాధనకు తోడ్పాటు అందించిన ది మిషన్ ఫౌండేషన్ సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చలికూరి శ్రీను, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, విద్యావంతులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

-ప్రయాణికుల సౌకర్యార్థం 10 ఫ్యాన్లు అందజేత

- జీవన్ హాస్పిటల్, కోశల హోటల్స్ అధినేత చల్లగుళ్ల నాగేశ్వరరావు ఔదార్యం

భద్రాచలం,, అక్టోబర్21(మీడియా టుడే):
ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్‌కు జీవన్ హాస్పిటల్, కోశల హోటల్స్ అధినేత చల్లగుళ్ల నాగేశ్వరరావు 10 సీలింగ్ ఫ్యాన్లను వితరణగా అందించారు. బస్టాండ్‌లో కొన్ని ఫ్యాన్లు మరమ్మతులకు గురై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, స్టేషన్ మేనేజర్ విజ్ఞప్తి మేరకు ఆయన ఈ ఫ్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ పి. జంగయ్య చల్లగుళ్ల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యం కోసం ముందుకొచ్చి ఫ్యాన్లను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చల్లగుళ్ల నాగేశ్వరరావుతో పాటు డిపో మేనేజర్ పి. జంగయ్య, అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, స్టేషన్ మేనేజర్ ఎం. వీర వెంకన్న, ఆన్‌డ్యూటీ కంట్రోలర్ మీసా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓట్ల చోరీపై మాట్లాడే ముందు కాంగ్రెస్ తన చరిత్రకు సమాధానం చెప్పాలి

కాంగ్రెస్ పార్టీకి బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్ సూటి ప్రశ్నలు

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,వరంగల్ జిల్లా స్టాఫర్, అక్టోబర్ 21
ఓట్ల చోరీ జరిగిందంటూ ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ముందుగా తన చరిత్రపై సమాధానం చెప్పాలని బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షుడు కొంగర రవికుమార్ డిమాండ్ చేశారు. 1946లో కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలు, 1975లో ఎమర్జెన్సీ విధింపు, పౌరహక్కులపై ఆంక్షలు, పత్రికలపై సెన్సార్‌షిప్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే ముందు గత చరిత్రను సమీక్షించుకోవాలని అన్నారు.

ఓట్ల చోరీకి ఆధారాలు ఎక్కడ?
దేశంలో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలో, ఏ నియోజకవర్గంలో, ఏ మండలంలో, ఏ గ్రామంలో, ఏ పోలింగ్ బూత్‌లో అక్రమాలు జరిగాయో స్పష్టమైన ఆధారాలతో వెల్లడించాలని రవికుమార్ ప్రశ్నించారు. ఎన్ని ఓట్లు తొలగించబడ్డాయి, ఎన్ని ఓట్లు అక్రమంగా ప్రభావితమయ్యాయి, ఈ ఆరోపణలకు సంబంధించిన అధికారిక ఆధారాలు ఏమిటో ప్రజలకు వివరించాలని కోరారు.ఆధారాలు ఉంటే ఎన్నికల సంఘానికి సమర్పించి నిరూపించాలని సూచించారు. రావణాసురుడి ప్రతిమలపై రాజకీయ నాయకుల చిత్రాలు పెట్టి నిరసనలు తెలపడం ఓట్ల చోరీకి సాక్ష్యం కాదని వ్యాఖ్యానించారు.నినాదాలు సాక్ష్యాలు కావు.. ఆరోపణలు రుజువులు కావు! ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను అయోమయానికి గురిచేయడం సరికాదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నిరాధార ప్రచారాన్ని నిలిపివేసి, రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వెనుక ఉద్దేశాలపై కూడా స్పష్టత ఇవ్వాలని బీజేపీ గీసుగొండ మండల శాఖ తరపున కొంగర రవికుమార్ డిమాండ్ చేశారు.

అవినీతి అధికారులకు రక్షణ కల్పిస్తున్న తెలంగాణ సచివాలయం

తెలంగాణలో అవినీతికి పాల్పడేవారిని ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) పట్టుకుంటున్నప్పటికీ, న్యాయ లేదా

పరిపాలనా వ్యవస్థలో జరిగే జాప్యం కారణంగా కేసులు ఆలస్యమవుతున్నాయి-ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అనే ఎన్జీవో

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 21:
ట్రాప్ మరియు ఆదాయానికి మించిన ఆస్తుల (డీఏ) కేసులలో అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ) చేస్తున్న ప్రయత్నాలను నీరుగారుస్తున్న ఒక కీలకమైన లొసుగును ఎత్తిచూపుతూ, ప్రభుత్వ శాఖలు ఏసీబీ ప్రాసిక్యూషన్ నోటీసులను ఉద్దేశపూర్వకంగా ఎలా ఆలస్యం చేస్తున్నాయో, దాని ఫలితంగా అవినీతి అధికారులు ఎలా రక్షించబడుతున్నారో హైదరాబాద్‌కు చెందిన ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ అనే ఎన్జీవో వెల్లడించింది.

నివేదికలో వెల్లడైన విషయం ఏమిటి?
తెలంగాణ ఏసీబీ సగటున ప్రతి నెలా 20 నుంచి 25 కేసులు నమోదు చేస్తూ ప్రశంసనీయమైన పని చేస్తోంది. అయితే, నిందితులైన అధికారులపై విచారణకు అనుమతి కోరుతూ ఏసీబీ డైరెక్టర్ జనరల్ సమర్పించిన విచారణ నివేదికలు ప్రభుత్వానికి చేరినప్పుడు, అనవసరమైన జాప్యం మరియు ఆరోపణలు ఎదుర్కొంటున్న జోక్యం జరుగుతున్నాయి.

రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారులపై కూడా చర్యల్లో జాప్యంలి
అధికారులు లంచాలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన స్పష్టమైన ఉచ్చు కేసులు కూడా సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచబడి, చివరికి శాఖాపరమైన విచారణలకు పంపబడతాయి. దీనివల్ల, కోర్టు ముందు ప్రాసిక్యూషన్ ప్రక్రియలను ఉపసంహరించుకోవడానికి లేదా నిలిపివేయడానికి ఏసీబీ (గూజదీ) బలవంతం చేయబడుతోంది.గత రెండేళ్లలో, ఏసీబీ (గూజదీ) విచారణ జరపడానికి అనుమతి కోరిన 22 కేసుల్లో ఆ అనుమతిని నిరాకరించినట్లు, అంతేకాకుండా ఆ కేసులను ఉపసంహరించుకోవాలని ఏసీబీని ఆదేశించినట్లు సమాచారం.

‘నిందితులైన అధికారులకు రక్షణ కల్పిస్తున్న సచివాలయం’
“తెలంగాణ ప్రభుత్వ సచివాలయం, ఏసీబీ కేసుల్లో చిక్కుకున్న అధికారులకు ఒక రక్షణ కవచంలా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటువంటి పద్ధతి ప్రభుత్వ ఉద్యోగులకు తప్పుడు సంకేతాలను పంపుతుంది మరియు అవినీతి చర్యలను ప్రోత్సహించే అవకాశం ఉంది. అంతేకాకుండా, కొందరు అధికారులు ఒకటి కంటే ఎక్కువసార్లు ఏసీబీ కేసుల్లో నిందితులుగా నమోదైన సందర్భాలు కూడా ఉన్నాయి” అని ‘ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్’ వ్యవస్థాపకుడు ఎం. పద్మనాభ రెడ్డి పేర్కొన్నారు.

అధికారులను కాపాడుతున్న బలమైన లాబీని ఎదుర్కొంటున్న ఎన్జీవో
ఈ విషయంలో, ఏసీబీ విచారణ కోరినప్పుడల్లా దానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వానికి అనేక వినతిపత్రాలు సమర్పించింది. దురదృష్టవశాత్తు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను కాపాడటానికి సచివాలయంలో ఒక బలమైన లాబీ పనిచేస్తున్నట్లు కనిపిస్తోంది.

చట్టం ఏమి చెబుతోంది?
అక్టోబర్ 16న, పైన పేర్కొన్న తీర్పులో భారత సుప్రీంకోర్టు ఒక విషయాన్ని స్పష్టం చేసింది: లంచం అడగడం మరియు తీసుకోవడం అనేది ఒక నేరపూరిత చర్య. 1988 నాటి అవినీతి నిరోధక చట్టం (గ్రీవజవత్ఱశీఅ శీట జశీతీతీబజ్ఱశీఅ ూష్, 1988) లోని సెక్షన్ 17ూ (2018లో సవరించబడినది) కల్పించే మినహాయింపులు లేదా ముందస్తు అనుమతికి సంబంధించిన రక్షణలు, ఇటువంటి నేరాలకు వర్తించవు.ప్రభుత్వ ఉద్యోగులు తమ అధికారిక విధులను నిజాయితీగా నిర్వర్తించే క్రమంలో చేసిన సిఫార్సులు లేదా తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన సందర్భాలలో మాత్రమే, దురుద్దేశపూర్వక విచారణ నుండి వారిని రక్షించడానికి సెక్షన్ 17ూ ఉద్దేశించబడిందని కోర్టు పేర్కొంది.లంచం కోరడం లేదా స్వీకరించడాన్ని అధికారిక విధి నిర్వహణగా పరిగణించలేము. లంచగొండితనానికి రక్షణ కవచం లేదు.పర్యవసానంగా, లంచం తీసుకుంటూ పట్టుబడిన ప్రభుత్వ ఉద్యోగిపై విచారణ (విచారణ) జరపడానికి ఏసీబీతో సహా పోలీసులకు సెక్షన్ 17ూ కింద ముందస్తు అనుమతి అవసరం లేదు.ఇటువంటి లంచగొండితనాల కేసులను విచారించడానికి సెక్షన్ 17ూ కింద ముందస్తు అనుమతి అవసరం లేదని సుప్రీంకోర్టు పరిశీలనలు స్పష్టం చేస్తున్నాయి. ఈ తీర్పు, ఉచ్చు కేసులు మరియు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులలో ముందస్తు అనుమతి అవసరాన్ని పరిశీలించడానికి బలమైన ఆధారాన్ని అందిస్తుంది.

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం పంపిన ఎన్జీవోలి
పై విషయాలను దృష్టిలో ఉంచుకుని, అవినీతి నిరోధక చట్టం, 1988లోని సెక్షన్ 17ూ కింద ముందస్తు అనుమతిని కోరకుండా, ట్రాప్ కేసులలో బుక్ చేయబడిన అధికారులపై విచారణను కొనసాగించేలా ఏసీబీకి తగిన సూచనలు జారీ చేయవలసిందిగా ఫోరమ్ ఫర్ గుడ్ గవర్నెన్స్ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని అభ్యర్థించింది.

అంగరంగా వైభవంగా దుర్గామాత శోభయాత్ర

నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసిన కమిటీ సభ్యులకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన సతీష్ గౌడ్

భూపాలపల్లి/ టేకుమట్ల మీడియా టుడే 21టేకుమట్ల మండలం ఎంపెడ్ గ్రామంలో కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో చివరి రోజు అంగ రంగ వైభవంగా దుర్గామాత శోభాయాత్ర నిర్వహించగా. ఉత్సవం కమిటీ సభ్యులు.భవాని మారాదరణ స్వాములు.మహిళా సోదరీమణులు.గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శోభయాత్ర చేయడం జరిగింది.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ దుర్గామాత చల్లని ఆశీస్సులతో ఎంపైడ్ గ్రామం టేకుమట్ల మండలం భూపాలపల్లి నియోజకవర్గం లోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో వచ్చే ఐశ్వర్యలతో అభివృద్ధి పథంలో ముందుకు నడవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలియజేశారు

అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన జిల్లెల్ల గ్రామానికి చెందిన గుమ్మ కొండ వినయ్ కి ఆర్థిక సహాయం.

బాధిత కుటుంబాన్ని కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శ..

మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 21



జిల్లెల గ్రామానికి చెందిన గుమ్మకొండ వినయ్ కుమార్ అనారోగ్యంతో ఈరోజు ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్క జైపాల్ యాదవ్ 5000 రూపాయలు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి 5000 రూపాయలు కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం 5000 రూపాయలు జిల్లెల్ల మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య 2000 రూపాయలు మాజీ ఉపసర్పంచ్ పాండు గౌడ్ 2500 మాజీ వార్డు సభ్యులు చికొండ ఆంజనేయులు 500 రూపాయలు మొత్తం 20 ,000 వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అధైర్య పడొద్దు అండగా ఉంటామని వారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో 3 వార్డు సభ్యులు ముత్యాల నరేష్, 6 వార్డు సభ్యులు చిక్కొండ పద్మ ఆంజనేయులు , బీఆర్ఎస్ నాయకులు ముత్యాల రమేశ్, గుమ్మ కొండ రమేష్, కుమ్మరి ఆంజనేయులు, ఎముక యాదయ్య, శ్రీను, కుమ్మరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ తెలంగాణ రక్షణ సేన అధ్యక్షుడిగా రంగు శేఖర్ గౌడ్ నియామకం

- పార్టీ బలోపేతానికి కృషి చేస్తా ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం
- రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యం: రంగు శేఖర్ గౌడ్

మీడియా టుడే,ఉప్పల్, అక్టోబర్ 21 :

తెలంగాణ రక్షణ సేన వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడిగా రంగు శేఖర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రావణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా రంగు శేఖర్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో డివిజన్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని వాటిని విజయవంతం చేస్తానని పేర్కొన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని రంగు శేఖర్ గౌడ్ వెల్లడించారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

న్యాయవాది నాథన్ డ్యానీ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్: ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ మానూర్ మండల్ సీనియర్ నాయకులు నాథన్ డ్యానీ

జన్మదిన వేడుకలు నారాయణఖేడ్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహీం ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ సురేష్ కుమార్ షెట్కార్ మరియు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గార్లు తమ నివాస గృహంలో నాథన్ డ్యానీ చేత స్వయంగా కేక్ కట్ చేయించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగేష్ షెట్కార్ లు కూడా పాల్గొని నాథన్ డ్యానీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నాథన్ డ్యానీ సమాజానికి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ప్రత్యేకంగా కొనియాడారు.అనంతరం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, పత్రికా మిత్రులు, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు డ్యానీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాథన్ డ్యానీని శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

మహమ్మదపూర్ లో ఘనంగా విజయదశమి వేడుకలు

జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు.. గ్రామ ప్రజల ఆత్మీయ అలయ్ బలయ్

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం

హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కనకదుర్గ కమిటీ రుద్రసేన ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మిచెట్టు వద్దకు చేరుకుని శమీ వృక్షానికి పూజలు చేశారు. సంప్రదాయబద్ధంగా జమ్మి ఆకులను ఇచ్చిపుచ్చుకుంటూ గ్రామ ప్రజలు ఆత్మీయంగా అలయ్ బలయ్ తీసుకున్నారు.ఈ సందర్భంగా కనకదుర్గ కమిటీ రుద్రసేన సభ్యులు మాట్లాడుతూ.. మహమ్మదాపూర్ గ్రామాల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కనకదుర్గ కమిటీ రుద్రసేన సభ్యులు పిట్టల శ్రీనివాస్, పొన్నాల సంపత్ రెడ్డి, రావుల మహేందర్, రావుల సంజీవ్, పిట్టల క్రాంతి కుమార్,పిట్టల సతీష్, పిట్టల సాంబరాజు, పిట్టల అనిల్, పిట్టల సాయి, ఎమూ సతీష, ఎలవేని శ్రీను, పిట్టల రమేష్, కత్తెర రాజు , రాకేష్ పిట్టల రమేష్,పొన్నం దీపు , వేముల సాయి, ఎడపల్లి కిట్టు పిట్టల చిరంజీవి, పిట్టల రాజు , పొన్నం ము గయ్య, బి.కె నాయకుడు, గ్రామ ప్రముఖులు, యువతీ యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూర్ గ్రామంలో దసరా వేడుకల సందర్భంగా ఘర్షణ

యువకుడిపై కత్తితో హత్యాయత్నం, నలుగురు నిందితుల అరెస్ట్

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 21

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో దసరా పండుగ సందర్భంగా జరిగిన ఘర్షణలో ఒక యువకుడిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేశామని స్థానిక ఎస్సై ఏ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. తేదీ 20.10.2026 రాత్రి సుమారు 11:00 గంటల సమయంలో ప్రొద్దుటూరు గ్రామంలో దసరా పండుగ సందర్భంగా కొందరు యువకులు సౌండ్ బాక్సులతో నృత్యాలు చేస్తుండగా, గతంలో జరిగిన గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పడిన పాత కక్షల నేపథ్యంలో పెద్దబోయిన నవీన్, పెద్దబోయిన అజయ్, పెద్దబోయిన గోపాల్, గజ్జి మహేష్‌లు అక్కడికి వచ్చి సౌండ్ బాక్సులను తన్ని గొడవకు దిగారు. అనంతరం అదే రాత్రి తిరిగి అక్కడికి వచ్చిన నిందితులలో ఒకరైన పెద్దబోయిన నవీన్ అను వ్యక్తి కత్తితో పెద్దబోయిన వెంకటేష్‌పై వెనుక భాగంలో పొడవడంతో తీవ్ర రక్తగాయమైంది. ఈ ఘటనపై బాధితుడి తండ్రి పెద్దబోయిన కాంతయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. దర్యాప్తులో భాగంగా నిందితులను తేదీ 21.10.2026న అరెస్ట్ చేసి, అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరి, జుడీష్యల్ కస్టడీ కి తరలించామని వలిగొండ ఎస్సై తెలిపారు.గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఘర్షణలకు పాల్పడినా, మారణాయుధాలతో దాడులకు దిగినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వలిగొండ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకొని పోలీసులకు సహకరించాలి, ఎవరైనా గొడవలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మండల ప్రజలకు తెలిపిన ఎస్సై ఏ శ్రీకాంత్ రెడ్డి.

రూ.10 కోట్లతో రోడ్ల మంజూరు

మంత్రి, ఎమ్మెల్యేకు పాలాభిషేకంబి

ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డికి శ్రీరంగాపురం గ్రామస్థుల కృతజ్ఞతలు

నడిగూడెం, అక్టోబర్ 21. మీడియా టుడే: నడిగూడెం మండలంలోని శ్రీరంగాపురం నుంచి సిరిపురం, శ్రీరంగాపురం నుంచి వల్లాపురం వరకు రెండు రహదారులను రూ.10 కోట్లతో తారు రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి శ్రీరంగాపురం గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు కలిసి మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ రెండు రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల శ్రీరంగాపురం, సిరిపురం, వల్లాపురం గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రహదారుల అభివృద్ధితో మూడు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి సహకరించిన మంత్రి, ఎమ్మెల్యేకు ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటామని గ్రామస్థులు తెలిపారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే, వరంగల్ జిల్లా స్టాఫర్, అక్టోబర్ 21

వరంగల్ జిల్లా లోని చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ కట్టయ్యపేటకు చెందిన మరాఠి కొమురమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ స్థానిక సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్‌తో కలిసి ఆమె స్వగృహానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతురాలి కుమారుడు, కాంగ్రెస్ కార్యకర్త మరాఠి రవిని పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్,ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీను, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వీరన్న నాయక్, కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లావుడ్యా వెంకన్నతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ....

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 21:

రాయికల్ పట్టణంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కొండపల్లి రవీందర్ రావు ఏఎంసీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి అడ్లూరి కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ల సహకారంతో మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చేస్తానని....రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుజ్జుల మోహన్ రెడ్డి, సభ్యులు అరె శ్రీనివాస్, మారంపల్లి స్నేహ, మాలోత్ గంగాధర్, గొల్లపల్లి నరేష్, కొత్తకొండ పెద్ద లింగం, సురకంటి రాజరెడ్డి, గడ్డం దీపక్ రెడ్డి, ముద్దసాని రాజమౌళి, అంతడుపుల లక్ష్మణ్, సామల్ల వేణు, కూరగాయల రవికుమార్, యండి.ఇక్బాల్, నాయకులు కాటిపల్లి గంగారెడ్డి, మోర హన్మండ్లు, ఏనుగు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాలలో బతుకమ్మ వేడుకలు

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 21:

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు తమ ఇళ్లలో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చి పూజించిన ఆడపడుచులు, చివరి రోజు గ్రామ పెద్దవాగులో నిమజ్జనం చేశారు. మహిళలు గునుగు, తంగేడు, బంతి, చేమంతి, కట్ల పూలతో రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చి ఆటలతో పాటలతో సందడి చేశారు. ఈ వేడుకల్లో సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భారీగా పెంచిన పరీక్ష ఫీజుల వల్ల నిరుద్యోగ అభ్యర్థులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలు

బాధిత పోటీ పరీక్షల అభ్యర్థులు - తెలంగాణ రాష్ట్రం

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 21:

కేంద్ర మరియు రాష్ట్ర పోటీ పరీక్షల తేదీల ఘర్షణ (జుఇఋఎ ఋఏ్వ జశ్రీఋంష్ట్ర).అక్టోబర్ 26, 2026 రోజు ంఊజ ౯జదీ అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ (ూజుజు) పరీక్ష మరియు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ూూ× (ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) పరీక్ష ఒకే రోజున షెడ్యూల్ అయ్యాయి. నవంబర్ 6 మరియు 7, 2026 రోజు ంఊజ =ఒదీ డిపార్ట్‌మెంట్ ూజుజు (సివిల్) పరీక్షలు మరియు కేంద్ర ప్రభుత్వ ౫జ జీజు (స్టాఫ్ సెలక్షన్ కమిషన్) పరీక్షలు ఒకే తేదీల్లో జరగనున్నాయి.ఈ తేదీల ఘర్షణపై ంఊజకి విజ్ఞాపన పత్రం సమర్పిస్తే, కమిషన్ స్పందించిన తీరు అత్యంత నిరుత్సాహకరంగా ఉంది. "ఏదో ఒక సబ్జెక్ట్‌ను మాత్రమే ఎంచుకోండి, ఇప్పటికే పరీక్షా కేంద్రాలకు డబ్బులు ఇచ్చేశాము" అని నిర్లక్ష్యంగా జవాబివ్వడం అత్యంత సిగ్గుచేటు. ఒకే రోజున రెండు ముఖ్యమైన పరీక్షలు వస్తే అభ్యర్థులు తమ కష్టాన్ని ఏ విధంగా నిరూపించుకోవాలి?హాల్ టికెట్లలో తీవ్రమైన తప్పులు -- అభ్యర్థుల్లో భయాందోళనలు.ఇటీవల విడుదల చేసిన౯జదీ అసిస్టెంట్ సైంటిస్ట్ నోటిఫికేషన్‌లో పేపర్-2కి 150 మార్కులు అని పేర్కొనగా, హాల్ టికెట్‌లో మాత్రం 300 మార్కులు అని తప్పుగా ఇచ్చారు.నిబంధనల్లో ఒకచోట "పెన్ తీసుకురావాలి" అని, మరొక చోట "పెన్ తీసుకురాకూడదు" అని పరస్పర విరుద్ధంగా ఇచ్చారు.అభ్యర్థులు ంశీఎఋశ్రీ ఎవఎఋ లో నిరసన తెలిపిన ఒక రోజు తర్వాత మాత్రమే సవరించిన హాల్ టికెట్లను అందుబాటులోకి తెచ్చారు.ంఊజ నిబంధనల ప్రకారం పరీక్ష రోజు హాల్ టికెట్ డౌన్‌లోడ్ అవ్వదు (పరీక్ష ముందు రోజు వరకే చేసుకోవాలి). మరి సవరణకు ముందే హాల్ టికెట్ ప్రింట్ తీసుకున్న అభ్యర్థులు పరీక్షా కేంద్రంలో ఇబ్బంది పడితే బాధ్యత ఎవరిది? సంవత్సరాల నిరీక్షణ... కానీ పరీక్షల మధ్య కనీస వ్యవధి లేకపోవడం:లి= అండ్ దీ ూజుజు నోటిఫికేషన్ 4 సంవత్సరాల తర్వాత, ౯జదీ నోటిఫికేషన్ 8 సంవత్సరాల తర్వాత విడుదలయ్యాయి. ఒకే రకమైన సాంకేతిక అర్హత (ంవఎష్ట్రఅఋఝశ్రీ ూఋఝశ్రీఅటఅఏ్‌అశీఅ) ఉన్న ఈ పరీక్షల సిలబస్ వేర్వేరుగా ఉంటుంది. కానీ పరీక్షల మధ్య కేవలం 1 వారం నుండి 10 రోజుల వ్యవధి మాత్రమే ఇవ్వడం వల్ల అభ్యర్థులు ఎలా సిద్ధం కాగలరు? కేవలం 15 రోజుల వ్యవధిలోనే ౫జ జ+ూ, ౫జ జీజు, ==దీ ూూ (అసిస్టెంట్ లోకో పైలట్), ూూ× మేనేజర్, ౯జదీ ూజుజు, = అండ్ దీ ూజుజు వంటి వరుస భారీ పరీక్షలను నిర్వహించడం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడటమే౯జ చైర్మన్ మాటలకు - క్షేత్రస్థాయి ఆచరణకు పొంతన లేకపోవడం:లిహామీలు - ఆచరణలో ఉదాసీనత:లిఊజ చైర్మన్ బుర్రా వెంకటేశం నోటిఫికేషన్ల విడుదల సమయంలో మీడియా ముందుకు వచ్చి "ఇకపై అత్యంత పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా, కోర్టు కేసులు అస్సలు రాకుండా, పరీక్షకు పరీక్షకు మధ్య అభ్యర్థి ప్రిపేర్ అయ్యేలా నెలకు 3-4 నోటిఫికేషన్లు ఇస్తాము" అని గొప్పలు చెప్పారు. కానీ ఆ తర్వాత అభ్యర్థులు క్షేత్రస్థాయి సమస్యలు, తేదీల ఘర్షణలు మరియు హాల్ టికెట్ లోపాలపై ంఊజ ని ఆశ్రయిస్తే మాత్రం స్పందించకుండా పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. శాఖల వారీగా విభజించి నామమాత్రపు పోస్టులు: గతంలో ఒకే కేటగిరీకి చెందిన అన్ని డిపార్ట్‌మెంట్ పోస్టులను = అండ్ దీ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, మున్సిపాలిటీలు, మిషన్ భగీరథ మొదలైన శాఖల ూజుజు పోస్టులు అన్నీ ఒకే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసేవారు. కానీ ఇప్పుడు ప్రతి డిపార్ట్‌మెంట్‌కు ఒక నోటిఫికేషన్ చొప్పున విడగొట్టి, పోస్టుల సంఖ్యను తగ్గించి, "మేము ఎక్కువ నోటిఫికేషన్లు ఇచ్చాము" అని చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. ఉచిత దరఖాస్తు హామీ నీరుగార్చి - విపరీతమైన ఫీజుల వడ్డన:గతంలో ప్రతి నోటిఫికేషన్‌కు రూ. 200 ఉన్న పరీక్ష ఫీజును, "అభ్యర్థులకు ఫీజు లేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు" అని ఎన్నికల్లో హామీలు ఇచ్చి, ఇప్పుడు ఏకంగా రూ. 1000 కి పెంచారు. ఉదాహరణకు, ఒకే సాంకేతిక అర్హత ఉన్న అభ్యర్థి 5 వేర్వేరు డిపార్ట్‌మెంట్ నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకుంటే, కేవలం దరఖాస్తు ఫీజుల రూపంలోనే ఏకంగా రూ. 5,000 (5 ఐ రూ 1000) చెల్లించాల్సి వస్తోంది. నిరుద్యోగులుగా ఉంటూ ఈ స్థాయి ఆర్థిక భారాన్ని ఎలా మోయగలరు? ఇది అభ్యర్థులను ఆర్థికంగా నలిపివేయడమే కాకుండా పరీక్షలు రాయకుండా అడ్డుకోవడమే అవుతుంది.మా డిమాండ్లు:లిఅక్టోబర్ 26 మరియు నవంబర్ 6, 7 తేదీలలో నిర్వహించే ంఊజ పరీక్షలను, సెంట్రల్ ఎగ్జామ్స్ (ూూ×, ౫జ జీజు) తో క్లాష్ కాకుండా తగిన వ్యవధితో రీ-షెడ్యూల్ (=వ-ంఎష్ట్రవఎఋశ్రీవ) చేయాలి.ఒకే తరహా అర్హతలు ఉన్న పరీక్షల మధ్య సిలబస్ సన్నాహకానికి సరిపడా సమయం (+ఋజూ) ఇవ్వాలి.హాల్ టికెట్ పొరపాట్లపై స్పష్టతనిస్తూ, పాత హాల్ టికెట్లు ప్రింట్ తీసుకున్న అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారిక ప్రకటన విడుదల చేయాలి.నిరుద్యోగులపై పడుతున్న ఆర్థిక భారాన్ని దృష్టిలో ఉంచుకుని, పెంచిన భారీ పరీక్షా ఫీజులను (రూ. 1000) వెంటనే తగ్గించాలి.ప్రజాస్వామ్య నాలుగో స్తంభమైన మీడియా వారు ఈ అంశాలను ప్రముఖంగా ప్రచురించి/ప్రసారం చేసి, ప్రభుత్వానికి మరియు ంఊజ అధికారులకు కన్నువిప్పు కలిగేలా సహకరించాలని కోరుతున్నాము.

కాక్రోచ్ జనతా పార్టీకి షాక్...!

సమాజంలోని బొద్దింకలను దూరం ఉంచాలని సందేశం..

కనకదుర్గ సేవా సమితి ప్రదర్శన- దసరా వేడుకల్లో మహిషాసురుడి చేతిలో బొద్దింక ప్రతిరూపం..

.. దేశ ఐక్యత, జాతీయ సమగ్రతపై ప్రజలకు సందేశం..

జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 21

దసరా పండుగ సందర్భంగా కనకదుర్గ సేవా సమితి నిర్వహించిన వినూత్న ప్రదర్శన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మహిషాసురుడి ప్రతిరూపానికి బొద్దింకను చూపించేలా రూపొందించిన ప్రదర్శనతో పాటు, ప్రజలు ఎవరిని నమ్మాలి, సమాజంలో విద్వేషాలను ప్రోత్సహించే ఆలోచనల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిర్వాహకులు ప్రయత్నించారు. ఈ ప్రదర్శన ద్వారా దేశ ప్రయోజనాలు, జాతీయ సమగ్రత, ప్రజల బాధ్యత వంటి అంశాలను ప్రస్తావించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

దసరా వేడుకల్లో ప్రత్యేక ప్రదర్శన

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా కనకదుర్గ సేవా సమితి సభ్యులు తమదైన శైలిలో సందేశాన్ని వ్యక్తం చేశారు. మహిషాసురుడి ప్రతిరూపాన్ని ఉపయోగించి, ప్రజలు ఎవరిని నమ్మాలి, సమాజంలో విభేదాలను పెంచే ఆలోచనల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలనే అంశాలను ప్రతీకాత్మకంగా తెలియజేసే ప్రయత్నం చేశారు.సాధారణంగా పండుగ వేడుకలు సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితమవుతుంటాయి. అయితే, ఈసారి ప్రదర్శన ద్వారా సామాజిక, రాజకీయ అంశాలను ప్రజల ముందుకు తీసుకురావడం ప్రత్యేకతగా నిలిచింది. పండుగ వేదికను ఉపయోగించుకుని దేశం పట్ల బాధ్యత, జాతీయ ఐక్యత వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమితి చేసిన ప్రయత్నాన్ని పలువురు అభినందించారు.

కాక్రోచ్ జనతా పార్టీకి గట్టి సందేశం!

కనకదుర్గ సేవా సమితి ప్రదర్శనను రాజకీయంగా విశ్లేషిస్తున్న మద్దతుదారులు, దీనిని కాక్రోచ్ జనతా పార్టీకి గట్టి సందేశంగా అభివర్ణిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, ప్రజల విశ్వాసాన్ని పొందాలంటే రాజకీయ పార్టీలు దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు అభిప్రాయపడుతున్నారు.ప్రజలను భావోద్వేగాలకు గురిచేసే అంశాల కంటే దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు, జాతీయ ఐక్యత వంటి అంశాలపై రాజకీయ పార్టీలు దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు. రాజకీయంగా ఎవరికి మద్దతు ఇచ్చినా, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలనే అభిప్రాయం ఈ సందర్భంగా వ్యక్తమవుతోంది.

దేశంలో విద్వేషాలకు తావివ్వకూడదు

దేశంలో మత, సామాజిక విభేదాలు సృష్టించే ప్రయత్నాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ ప్రదర్శన ద్వారా సందేశం ఇచ్చినట్లు సమితి మద్దతుదారులు పేర్కొంటున్నారు. దేశ ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే ఆలోచనలకు దూరంగా ఉండాలని, జాతీయ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని వారు కోరుతున్నారు.దేశంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం కొనసాగడం అత్యంత ముఖ్యమని, ప్రజల మధ్య విభేదాలను పెంచే ప్రయత్నాలను ఎవరూ ప్రోత్సహించకూడదని వారు అభిప్రాయపడుతున్నారు. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జాతీయ ప్రయోజనాల విషయంలో ప్రజలు ఐక్యంగా నిలవాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నారు.

మోదీ, అమిత్ షా నాయకత్వంపై విశ్వాసం

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంపై బీజేపీ శ్రేణుల్లో బలమైన విశ్వాసం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దేశ భద్రత, సరిహద్దుల రక్షణ, ఉగ్రవాదంపై చర్యలు, జాతీయ సమగ్రత వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం దృఢంగా వ్యవహరించాలని బీజేపీ మద్దతుదారులు కోరుతున్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఆయన మద్దతుదారులు విశ్వసిస్తున్నారు. దేశానికి సంబంధించిన కీలక అంశాల్లో ప్రజలు ఐక్యంగా ఉండటం, జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని వారు పేర్కొంటున్నారు.

దేశ ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యత

రాజకీయ పార్టీలు, నాయకులు, సంస్థలు వేర్వేరు సిద్ధాంతాలను కలిగి ఉండవచ్చు. అయితే దేశ భద్రత, ప్రజల సంక్షేమం, యువత భవిష్యత్తు, సామాజిక సామరస్యం వంటి అంశాలకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సమితి మద్దతుదారులు అభిప్రాయపడుతున్నారు.రాజకీయ విభేదాలు ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, అవి సమాజంలో విద్వేషాలకు కారణం కాకూడదని, ప్రజలను విభజించే ప్రయత్నాల కంటే దేశాన్ని అభివృద్ధి చేసే ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు సూచిస్తున్నారు. దేశం పట్ల బాధ్యత ప్రతి పౌరుడికి ఉంటుందని, భారతదేశ ఐక్యతను కాపాడేందుకు అందరూ కృషి చేయాలని పేర్కొంటున్నారు.

కనకదుర్గ సేవా సమితికి అభినందనలు

దసరా వేడుకల సందర్భంగా వినూత్న ప్రదర్శనతో ప్రజలకు సందేశాన్ని అందించిన కనకదుర్గ సేవా సమితిని పలువురు అభినందించారు. పండుగల ద్వారా సాంస్కృతిక సంప్రదాయాలను కొనసాగించడమే కాకుండా, సమాజానికి ఉపయోగపడే సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం మంచి ప్రయత్నమని వారు పేర్కొన్నారు.దేశం కోసం, దేశ ఐక్యత కోసం, ప్రజల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. రాజకీయాలకు అతీతంగా భారతదేశ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలనే సందేశంతో కనకదుర్గ సేవా సమితి నిర్వహించిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

అంబేద్కర్ చూపిన బాటలో నడుద్దాం

వాంకిడిలో అంబేద్కర్, గౌతమ బుద్ధుడి చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న బౌద్ధ ఉపాసకులు

వాంకిడి, అక్టోబరు 21

బీఆర్ అంబేద్కర్ చూపిన బాటలో నడుద్దామని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ అన్నారు. విజయదశమి, ధమ్మ చక్రపరివర్తన్ దివస్‌ను మండలంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాంకిడి, ఖమన, కనర్‌గాం, బెండార, బంబార, సరండి, ఖిరిడి, ఇంధాని తదితర గ్రామాల్లో పంచశీల్ జెండాలను అవిష్కరించారు. అనంతరం అంబేద్కర్, గౌతమ బుద్ధుడి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1956 అక్టోబరు విజయదశమి రోజున నాగ్‌పూర్‌లోని దీక్షభూమి వద్ద అంబేద్కర్ బౌద్ధభిక్షు చంద్రమణి మహాస్థవిరుల చేత బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారని చెప్పారు. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ పయనిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం వంటి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దుర్గం దుర్గాజీ, దుర్గం శ్యాంరావు, దుర్గం హంసరాజ్, విజయ్‌ఉప్రె, విలాస్, పాండుజీ, సందీప్, ప్రశాంత్, విఠల్, రాజేశ్వర్, శ్యాంరావు దుర్గె, కిరణ్, ఖమన సంఘం నాయకులు ఏడీఏ మిలింద్, టెమాజీ, యశ్వంత్‌రావు, మారుతి, కిషన్, బౌద్ధ ఉపాసకులు, రమాబాయి మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.బెజ్జూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో 70వ ధమ్మచక్ర పరివర్తన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పంచశీల జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌సరోజ-తిరుపతి, వార్డు సభ్యులు కోట రాజన్న, కుల సంఘం పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు.జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం విజయ దశమి ధమ్మ చక్ర పరి వర్తన్ దివస్ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్, జైనూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొడప ప్రకాష్, మాజీ సహకార చైర్మన్ కొడప హన్నుపటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ రషీద్. సీనియర్ నాయకులు మేస్రాం అంబాజీ తదితరులు అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం గ్రామ ప్రముఖులు కొడప హన్నుపటేల్ పంచశీల్ జండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ రషీద్, అంబేద్కర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడ్ను కాంబ్లే బాబా సాహేబ్, దళిత రత్న అవార్డు గ్రహిత మవాలె దత్త తదితరులు పాల్గొన్నారు.